



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 274 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 10 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 274 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 10 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

- ఏపీలో నేడు కూడా ఎండలు మండిపోతాయట!
- నేడు 15 జిల్లాల్లో 41-42.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం
- బుధవారం కూడా రాష్ట్రంలో 40-41 డిగ్రీల వరకు ఎండల తీవ్రత
- నాలుగుచోట్ల 40.9 డిగ్రీలుగా నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత
- అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే సూచన



వివరాలు 2లో..

## మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- అదుపుతప్పిన బస్సు వ్యాన్‌ను ఢీకొట్టడంతో దుర్ఘటన
- ప్రమాదంలో మరో 33 మందికి గాయాలు, ఏడుగురి పరిస్థితి విషమం
- మృతుల్లో 14 మంది యూనివర్సిటీ విద్యార్థులే



పెన్ పవర్ డెస్క్:ఉత్తర మలేసియాలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. యూనివర్సిటీ విద్యార్థులతో క్యాంపస్‌కు వెళ్తున్న బస్సు అదుపుతప్పి ఒక మినీవ్యాన్‌ను ఢీకొట్టింది.

వివరాలు 2లో..

## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు
- పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన

వివరాలు 2లో..

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్
- ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ
- ఐదేళ్లలో ఒక ఏడాది గడిచిపోయిందని వెల్లడి
- మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరె స్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందిం చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం

వివరాలు 2లో..

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ముందడుగు వేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గ కేంద్రాల్లో 'విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయాలను సోమవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ యూనిట్లు స్వర్ణాంధ్ర విజన్ అమలుకు పటిష్టమైన పునాది వేస్తాయని, శాసనసభ్యులకు ప్రభుత్వపరంగా ప్రత్యేక కార్యాలయాల లోటును తీరుస్తాయని సీఎం పేర్కొన్నారు.

**యూనిట్ల నిర్మాణం - నిధులు**

ప్రతి నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా ఈ యూనిట్లు పనిచేస్తాయి. జిల్లా నోడల్ ఆఫీసర్, ఒక విద్యావేత్త, ఒక యువ ప్రొఫెషనల్, గ్రామ/వార్డు సచివాలయాలకు చెందిన ఐదుగురు విజన్ స్టాఫ్ కలిపి మొత్తం తొమ్మిది మంది సభ్యులుంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజలను భాగస్వాములను చేయాలని ప్రజాప్రతినిధులకు సీఎం పిలుపునిచ్చారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాలు - జాతీయ దృక్పథం**

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, రెండేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్-2047'కు అనుబంధంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత వంటి పది సూత్రాలతో కార్యాచరణ

వివరాలు 2లో..

## ప్రజల భద్రత కన్నా సెలూన్ షాప్ ఓపెనింగ్ ముఖ్యమా?

- అనంతపురం యువతి హత్యపై మాజీ మంత్రి రోజా స్పందన
- ప్రభుత్వ పెద్దలపై తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వెల్లడి




పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వ పెద్దలపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓ ఆడబిడ్డకు అన్యాయం జరిగినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆమె ఆరోపించారు. అనంతపురంలో ఓ యువతిని అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి చంపేశారని, మృతదేహాన్ని మణిపాల్ స్కూల్ వెనుక పడేశారని రోజా వెల్లడించారు. మంగళవారం నుంచి యువతి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసుల నిర్లక్ష్యం

వివరాలు 2లో..

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం
- సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత
- పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం
- ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు
- వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం



వివరాలు 2లో..

## మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

- హైదరాబాద్‌లో గ్లోబల్ మిల్లెట్స్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన
- సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి, ప్రాచుర్యమే ప్రధాన లక్ష్యం
- కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర మంత్రి తుమ్మల హాజరు
- తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని తుమ్మల విజ్ఞప్తి
- ఆయిల్ పామ్ మద్దతు ధర పెంపు, హార్టికల్చర్ వర్సిటీకి నిధులు కోరిన మంత్రి



వివరాలు 2లో..

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు



- అమరావతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- హైదరాబాద్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు
- సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఫిర్యాదులు
- కొమ్మినేని, కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు
- మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు పరారీ, ఆయన కోసం ప్రత్యేక బృందాల గాలింపు

వివరాలు 2లో..

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్టును ఖండించిన సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదంతా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ్డ్ కుట్ర అని తీవ్ర ఆరోపణ
- టీవీ చర్చలో ఓ విశ్లేషకుడి వ్యాఖ్యతో వివాదం మొదలైందని వెల్లడి
- సాక్షి మీడియా, వైసీపీ క్షమాపణ చెప్పినా టీడీపీ వదల్లేదని వ్యాఖ్య
- లోకేశ్ ట్వీట్ తర్వాతే కుట్రపై అనుమానం బలపడిందని సజ్జల వెల్లడి
- సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ రాద్ధాంతం అని విమర్శలు

పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో

వివరాలు 2లో..





## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల
- మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి
- మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలే లక్ష్యంగా దాడులు
- 277 డ్రోన్లు, 19 క్షిపణులను కూల్చేశామన్న ఉక్రెయిన్ వాయుసేన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘ ర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పంది స్తోంది. గత మూడేళ్ల యుద్ధ కాలం లో ఎన్నడూ లేని విధంగా, ఏకంగా 479 డ్రోన్లు,

వివరాలు 2లో..



ఎడిటర్ వ్యూ

# మళ్లీ అదే తప్పు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.

**అనేక కార్యక్రమాలకు పిలుపు నిచ్చినా...**

అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.

**వెన్నుపోటు దినం జరిపినా...**

ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదా?

జగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చి పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు.

**6 శాసనాలు నరనరాన ఎక్కించాలి**

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ %-% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

**కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలి**

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి**

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

అమరావతి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సాక్షి టీవీకి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేసి, విజయవాడకు తరలిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

కొన్ని రోజుల క్రితం సాక్షి ఛానల్‌లో ప్రసారమైన ఒక చర్చా కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణం రాజు అమరావతిని ఉద్దేశించి, "అమరావతి దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దుమారం రేపాయి. ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజు వ్యాఖ్యలను సమర్థించేలా మాట్లాడారని అమరావతి ప్రాంత మహిళలు ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా దాఖలయ్యాయి. ముఖ్యంగా, అమరావతి రాజధాని ప్రాంత మహిళలు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులు కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష కూడా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు, సాక్షి ఛానల్‌లో ప్రసారమైన సదరు డిబేట్ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, ఆదివారం సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజును ఏ1గా, కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా, సాక్షి ఛానల్ యాజమాన్యాన్ని ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐటీ చట్టం కింద నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో, కేసు తీవ్రత దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రత్యేక పోలీస్ బృందాలు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ఆయన్ను విజయవాడకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి, ఆ తర్వాత గుంటూరు లేదా మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

# ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విభిన్నంగా కొనసాగుతోంది. ఒకవైపు పలు జిల్లాలు తీవ్రమైన ఎండలతో మండిపోతుండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**మంగళవారం (జూన్ 10) పలు జిల్లాల్లో తీవ్ర ఉక్కపోత**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మంగళవారం రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుండి 42.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**బుధవారం (జూన్ 11) కూడా కొనసాగనున్న ఎండలు**

ఇక బుధవారం కూడా ఎండల తీవ్రత తగ్గకపోవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ రోజు కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

నేడు పలుచోట్ల 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

ఇదిలా ఉండగా, సోమవారం (జూన్ 9) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్నదొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో 40.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

**కొన్ని జిల్లాల్లో వర్షాలకు అవకాశం**

మరోవైపు, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన కొంత ఉపశమనం

కలిగించేలా ఉంది. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వర్షాల వల్ల ఆయా ప్రాంతాల్లో ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఊరట లభించే వీలుంది. మొత్తం మీద రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎండల తీవ్రత, మరికొన్ని చోట్ల వర్షాలతో మిశ్రమ వాతావరణం కొనసాగుతోంది.

## మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ - భారత సిరిధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) ప్రాంగణంలో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'కు ఆయన శంకుస్థాపన చేశారు. సిరిధాన్యాల రంగంలో పరిశోధన, అభివృద్ధి, శిక్షణతో పాటు వాటి ప్రాచుర్యం కల్పించే దిశగా ఈ కేంద్రం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను మరింతగా పెంపొందించేందుకు ఈ కేంద్రం మార్గదర్శకంగా పనిచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రులతో మంత్రి తుమ్మల భేటీ**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిలతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన పలు అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల తన లేఖలో ప్రధానంగా కోరారు. ఆయిల్‌పామ్ గెలలకు కనీస మద్దతు ధర క్వింటాలుకు 25 వేల రూపాయలుగా నిర్ణయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకాన్ని తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

## మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

దీంతో బస్సు సిబ్బంది సహా 15 మంది మరణించగా, మరో 33 మంది గాయపడ్డారు. థాయ్‌లాండ్ సరిహద్దు సమీపంలోని ఈస్ట్-వెస్ట్ హైవేపై గెరిక్ పట్టణం వద్ద ఈ విషాదం చోటుచేసుకుంది. మలేసియాలో గత పదేళ్లలో ఇదే అత్యంత ఘోరమైన ప్రమాదమని అధికారులు తెలిపారు. మరణించిన వారిలో 14 మంది విద్యార్థులేనని చెప్పారు. బస్సు అదుపుతప్పి మినీవ్యాన్ ను వెనుక నుంచి ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పోలీసులు చెప్పారు. రెస్క్యూ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆకుపచ్చ రంగు బస్సు కుడివైపునకు బోల్తాపడి వెనుక భాగం నుజ్జునుజ్జు కాగా, ఎరుపు రంగు మినీవ్యాన్ రోడ్డు పక్కన ఉన్న కందకంలోకి దూసుకెళ్లింది. "కొంతమంది బాధితులు స్వయంగా బయటపడగా, మరికొందరు బయటకు విసిరివేయబడ్డారు. ఇంకొందరు బస్సులోనే చిక్కుకుపోయారు" అని చెప్పారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు హైడ్రాలిక్ కట్టర్‌ను ఉపయోగించాల్సి వచ్చిందని తెలిపారు. మృతుల్లో సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీకి చెందిన 14 మంది విద్యార్థులతో పాటు బస్సు అటెండెంట్ ఉన్నారని అత్యవసర సేవల విభాగం ధృవీకరించింది. గాయపడిన 33 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితులంతా 21 నుంచి 23 ఏళ్ల మధ్య వయస్కులే. ఈశాన్య మలేసియాలోని జెర్తే పట్టణం నుంచి నిన్న వీరు బయలుదేరగా.. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట సమయంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు.

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది. ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది.

అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- మొదటి పేజీ తరువాయి

జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల తెలిపారు. ఆ విశ్లేషకుడు "అమరావతి చుట్టుపక్కల" అంటూ ప్రస్తావించినప్పుడు, కార్యక్రమ మోడరేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు జోక్యం చేసుకుని, "అవన్నీ ఎందుకులేండి, ఆ పేరు చెబితే దైవదూషణలా భావిస్తారు, జాగ్రత్తగా ఉండండి" అని వారించినట్లు సజ్జల గుర్తుచేశారు. ఆ వ్యాఖ్య అక్కడితో ముగిసిపోయిందని, దానిని ఛానల్ గానీ, పత్రిక గానీ పునరావృతం చేయలేదని, కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ ఆ తర్వాత ఆ అంశంపై ఎక్కడా మాట్లాడలేదని ఆయన అన్నారు. అయితే, 7వ తేదీ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి చెందిన మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు ఈ అంశాన్ని పట్టుకుని దుష్ప్రచారం మొదలుపెట్టాయని సజ్జల ఆరోపించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ అదేరోజు మధ్యాహ్నం 3 లేదా 3:30 గంటలకు ట్వీట్ చేసిన తర్వాత, ఇదంతా ఒక ఆర్గనైజ్డ్ వ్యవహారంలా జరుగుతోందన్న అనుమానం తమకు కలిగిందని ఆయన పేర్కొన్నారు. "సాక్షి మీడియా జగన్ కుటుంబానికి చెందింది కాబట్టి, వారిపై వ్యక్తిగత దాడులు మొదలుపెట్టారు. ఛానల్ ఉద్దేశం ఇది కాదని, ఎడిటర్ ఉద్దేశం కాదని, కొమ్మినేని గారి ఉద్దేశం కూడా కాదని, చివరకు ఆ విశ్లేషకుడు కూడా ఆ వ్యాఖ్యను ఉద్దేశపూర్వకంగా పొడిగించలేదు" అని సజ్జల వివరించారు. సాక్షి మీడియా ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించబోమని, ఖండిస్తున్నామని ప్రకటన చేసిందని, విశ్లేషకుడు కృష్ణంరాజు కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారని తెలిపారు. వైసీపీ కూడా పార్టీపరంగా దీనిని ఖండించిందని, ఇలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసిందని అన్నారు. తమ హయాంలో ఏబీఎన్, టీవీ5 వంటి ఛానళ్లలో జగన్ పైనా, వైసీపీ నేతలపైనా వందలకొద్దీ చర్చల్లో దుర్భాషలాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, తాము అధికారంలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోలేదని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వాటిని వదిలేశామని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం లేని సమస్యలను సృష్టించి, అసలు విషయాలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. "ఇది చంద్రబాబు గారికి పాత అలవాటే. బలహీనులు, అసమర్థులు, పిరికివాళ్లు, సత్తా లేనివాళ్లు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారు" అని సజ్జల వ్యాఖ్యానించారు.

## ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం గల భారతీయుల్లో 30% తెలుగువారేనని, ఈ ప్రగతిని కొనసాగించాలన్నారు.

**అభివృద్ధి, సంక్షేమ హామీలు**

ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, 'తల్లికి వందనం' ఈ నెలలోనే ప్రారంభించి, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. దీపం పథకం లబ్ధిదారులకు నేరుగా నగదు జమ చేస్తామన్నారు. పోలవరం 2027 నాటికి, అమరావతి 2028కి, భోగాపురం విమానాశ్రయం 2026 నాటికి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించగా సీఎం అభినందించారు.

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- మొదటి పేజీ తరువాయి

అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు.

"ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.

తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా?

ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- మొదటి పేజీ తరువాయి

20 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్లు కీవ్ వాయుసేన వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడులు ప్రధానంగా మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

**కీవ్ ప్రతిఘటన.. అంతర్జాతీయ ఆందోళన**

రష్యా ప్రయోగించిన ఆయుధాల్లో అత్యధిక భాగం తమ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యంలోనే కూల్చివేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. మొత్తం 277 డ్రోన్లు, 19 క్షిపణులను నిర్వీర్యం చేసినట్లు పేర్కొంది. కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలిగాయని వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై తెల్లవారే వరకు కొనసాగుతున్నాయి.

ఇటీవల కాలంలో మాస్కో పౌర నివాసాలపై దాడులకు పాల్పడుతోందన్న విమర్శలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు సుమారు 12,000 మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

**రష్యా నౌకాదళానికి పుతిన్ కొత్త దిశ**

ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేయడంతో పాటు, రష్యా తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించింది. ఈ మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ దేశ నౌకాదళం కోసం రూపొందించిన సరికొత్త వ్యూహానికి ఆమోదముద్ర వేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నౌకాదళంగా రష్యా నేవీని తీర్చిదిద్దడమే ఈ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషెవ్ వెల్లడించారు. అయితే, ఈ ప్రణాళికకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత రష్యా మూడో అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# షైనింగ్ స్టార్స్ 2025 అవార్డ్స్ సాధించిన విద్యార్థులను క్యాష్ ప్రైజ్, మెడల్, ప్రశంసా పత్రం సత్కారం



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 9 :పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంకల్పించి న క్రమంలో.సోమవారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాలులో జరిగిన షైనింగ్ స్టార్స్ అవార్డుల బహుకరణ కార్యక్రమం లో భాగస్వామ్యమైన జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఎం.పీ.భరత్, ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విద్యాశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు, డిఇఓ ప్రేమ్ కుమార్, ఏపీసీ చంద్రశేఖర్ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థుల ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్స్, డ్రీమ్, గ్రాటిట్యూడ్ వాల్స్ ను పరిశీలించిన ముఖ్య అతిథులు,కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 121 మందికి అవార్డులు బహుకరణ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 83 మందికి, ఇంటర్లో ఉత్తమ ఫలి తాలు సాధించిన 38 మందికి అవార్డుల అం దజేత,ఒక్కో విద్యార్థికి రూ.20వేల క్యాష్ ప్రైజ్, మెడల్, ప్రశంసా పత్రం అందజేసిన ముఖ్య అతిథులు జిల్లాలోని 121 మందికి సంబంధిం చిన రూ.24,20,000 మెగా చెక్కును ప్రదర్శిం చిన మంత్రి, విప్, ఎంపీ, కలెక్టర్ తదితరులు



# యోగా ద్వారా మనసుకు శాంతి శరీరానికి ఆరోగ్యం



**దుచ్చరపాలెం గ్రామంలో యోగ అవగాహన ర్యాలీ**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ దుచ్చరపాలెం గ్రామంలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు యోగ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేసా కార్యదర్శి గబులంగి గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు యోగ చేయటం వలన మనసుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ రమణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విమల, అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత, మహిళా పోలీస్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త భవాని, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడి దూరం.





**హుకుంపేట పెన్ పవర్ మే 9** :హుకుంపేట మండల కేంద్రంలో సర్పంచ్ పూర్ణిమ ఆధ్వర్యంలో యోగపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటాం మానసిక ఒత్తిడి తగ్గుతుంది అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పూర్ణిమ, సెక్రటరీ సత్య నారాయణ, ఈఓపిఆర్డి పరమేష్, ఎమ్మార్వో కృష్ణ రావు, సి పి డి ఓ. బాల చంద్రమణి దేవి ఎమ్. ఈ. ఓ ఈశ్వర్ రావు ఆర్.ఐ సీతమ్మ సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, ఆశ వర్కరర్లు తదితరులు పాల్గొన్నారు

# యోగా వేడుకలు - గిన్నిస్ బుక్ లక్ష్యంగా విశాఖలో భారీ ఏర్పాట్లు

**ఎం.టి. కృష్ణబాబు, రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ.**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 9. :** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 తేదీ వ పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లా లో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అధికా రులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జీ. వీరపాండి యన్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ల సమక్షంలో, వచ్చే 21వ తేదీన జరిగే "యోగాం ధ్ర" కార్యక్రమానికి సంబంధించి జిల్లాస్థాయి అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ, ఈ భారీ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం దక్కించుకునే అవకాశం ఉందని, అందు కే ప్రతి ఒక్కరు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ప్రధాన వేదిక నుంచి భీమిలి వరకు జరిగే ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు విద్యుద్దీకరణ, ఇంటర్నెట్, ఎల్ఇడి స్క్రీన్లు, సీసీ కెమెరాలు,డ్రోన్లు,రవాణా, పా ర్కింగ్, త్రాగునీరు తదితర ఏర్పాట్లు సమర్థవం తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో వీఎంఆర్డిఏ కమిష నర్ కే. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, రాష్ట్ర అధికారులు సూర్య తేజ్, దినేష్ కుమార్, అభిషిత్, ఇతర జిల్లా అధికారులు, వివిధ ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నా రు.

# ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య



- మీ విజయానికి కారణమైన వారిని మరువొద్దు
- మార్పు మీ నుంచే రావాలి. మీరు డ్రీమ్ వాల్
- ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికే సంస్కరణలు
- రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం
- కష్టపడి చదివే బాధ్యత మీది... మేం చేయూత నందిస్తాం
- జీవితంలో ఏస్థాయికి చేరినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నారా లోకేష్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, పార్వతీపురం జూన్ 9. :** ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేటురంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నా, అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నా, సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ – 2025లో భాగంగా పార్వతీపురంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన 95మంది, ఇంటర్మీడియట్ లో ప్రతిభకనబర్చిన 26మందిని మంత్రి లోకేష్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... మెరుగైన ఫలితాల సాధనకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాం. ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమే. మీరు ఆంధ్రప్రదేశ్ బిడ్డలు, మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది. రాబోయేరోజుల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవచేయాలి. మీ జూనియర్లకు గైడ్ చేయడం ద్వారా స్ఫూర్తినివ్వండి. మీరు సాధించిన విజయాలు దేశానికి తెలియాలి,మీరుసాధించిన విజయాలు భారతదేశానికి తెలియాల్సిన అవసరం ఉంది. పేదరికం నుంచి బయటపడటా నికి చదువే ఏకైక మార్గం. జీవితంలో ఏం కోల్పోయినా చదువును ఎవరూ దూరంచేయ లేరు. మీరంతా కష్టపడి బాగా చదివారు. హ్యాట్రిక్ సాధించిన పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు తెస్తున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని ముఖ్యమంత్రి గారి ఆలోచనకు అనుగుణంగా పనిచేస్తున్నాం. మీకు అద్భుతమైన ఫౌండేషన్ ఉంది. అవకాశాలను నిచ్చెనమెట్లుగా ఉపయోగించుకుని మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇప్పటినుంచే జీవితంలో అసలు పరీక్ష,పదోతరగతి విద్యార్థులకు ఇప్పటినుంచే అసలు పరీక్ష మొదలవుతుంది, దానిపేరే జీవితం. పరీక్ష పెట్టే భగవంతుడే జయించేశక్తి కూడా దేవుడు ఇస్తాడు. కష్టాలు అందరికీ ఉంటాయి, వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్న వారే విజేతలుగా నిలుస్తారు. విద్యార్థులు ప్రశ్నించడం ద్వారా తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి వయసు 75సంవత్సరాలు. ఇప్పటికీ ఆయనలో ఎక్కడా వయోభారం కనపడదు. మా అందరికంటే స్పీడ్ గా పరుగెడతారు. మహానాడు 3రోజుల్లో అందరం పడిపోయాం, బాబుగారు మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. క్రమశిక్షణ లేకపోతే జీవితంలో ఏదీ సాధించలేరు. ఆయన నుంచి ప్రతిఒక్కరూ క్రమశిక్షణ నేర్చుకోవాలి. విద్యార్థు లారా. పక్కదారి పట్టొద్దు!,కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు కొత్తజీవితం ప్రారంభవుతుంది. ఒకసారి మీరు పక్కదారి పడితే జీవితాలు నాశనమవుతాయి. మీ తల్లిదండ్రులు మీ ప్రవర్తన ఉండాలి. యువగళం పాదయాత్రలో చంద్రగిరి నియోజకవర్గంలో ఓ తల్లి ఆవేదన చూశాక డ్రగ్స్ వల్ల జీవితాల నాశనం అవుతున్నాయని గుర్తించి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభించాం. డ్రగ్స్ పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. తప్పుచేస్తే మీతోపాటు తల్లిదండ్రులు ఇబ్బందిపడతారు. మంచిచెడులకు తేడా, తెలుసుకుని ముందుకు వెళ్లాలి. పట్టుదల, క్రమశిక్షణ వల్ల మీరంతా ఈ స్థాయికి వచ్చారు. భారతదేశం గర్వపడేలా మీరంతా ఉన్నతస్థానాలకు చేరాలని మనస్పూ ర్తిగా కోరుకుంటున్నా. జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకోండి! విద్యార్థులు జీవితంలో ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలి. మంచి మెంటర్స్ ద్వారా స్ఫూర్తి పొంది, నిరంతరం నేర్చుకోండి. ముఖ్యమంత్రి మాకు పూర్తిస్వేచ్ఛ ఇస్తారు. ఎన్నికష్టాలు వచ్చినా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. విద్యార్థులు జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఎన్నికల్లో పోటీకి టిడిపి ఎప్పుడూ గెలవని మంగళగిరిని ఎంచుకున్నా. 2019లో ఓడిపోయాను, అయినా పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ధైర్యంగా ముందుకు సాగా. అయిదేళ్లు కష్టపడి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించా. విద్యాశాఖ వద్దని చాలామంది చెప్పారు. ఎన్నికష్టాలు వచ్చినా ఫర్వాలేదని ఈ శాఖనే ఎంచుకున్నా. మీ విజయానికి కారణమైన వారిని మరువొద్దు,మార్పు మీ నుంచే రావాలి. మీరు డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై రాసినవి చూశాను. స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ విజయరామరాజు ప్రతిభ అవార్డు పొంది ఐఎఎస్ అధికారి అయి కమిషనర్ అయ్యారు. జీవితంలో మీ విజయానికి కారణమైన వారిని మరువద్దు. నా మెంటర్ రాజిరెడ్డి గారిని ఇప్పటికీ కలుస్తుంటా. మీ ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మరువద్దు. కాలం మారినా గౌరవం తగ్గకూడదు. విద్యార్థులంతా బాధ్యతకలిగిన పౌరులుగా మెలగాలి. విద్యార్థులు జీవితంలో ఎన్ని పరీక్షలు ఎదురైనా వ్యక్తిత్వాన్ని వదులుకోవద్దు. నూరుశాతం అక్షరాస్యతకు మిషన్ అ..ఆ..లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన రిపోర్టు చూసి ఆశ్చర్యపోయా. ఎపి దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను ప్రకటించాం. మంచివిధానాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళతాం. భారత్ శాంతియుత దేశం.

-4లో

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది







## 91 మంది షైనింగ్ స్టార్లకు సత్కారం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే నూరు శాతం ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. సోమవారం విద్యాశాఖ అధ్వర్యంలో స్థానిక ఒక పంక్షన్ హాలులో నిర్వహించిన పది, ఇంటర్మీడియత్ విద్యార్థుల ప్రతిభా అవార్డుల పురస్కార ప్రధానోత్సవంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుతి, మెడల్, ప్రశంసాపత్రాలతో సత్కరిస్తోందన్నారు. తలిదండ్రులు విద్యార్థుల బలాలు, బలహీనతలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు కేరీర్ గైడెన్ పై అవగాహ కల్పిస్తామన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 72 మంది విద్యార్ధినీ విద్యార్థులకు,ఇంటర్మీడియట్లో 19 మంది. విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20 వేలు చెక్కును, ప్రశంసా పత్రం, మెడల్ను అందజేసి సత్కరించారు.ఐటిడిఏ ఇంచార్జి పి ఓ, జెసి డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ పది, ఇంటర్మీడియట్ తరగతుతు విద్యార్థుల దశ దిశ మారుస్తాయని చెప్పారు. విద్యార్థులకు కళలు, క్రీడలలో ప్రతిభకనబరచి ఉన్నతంగా రాణించాలన్నారు. పాఠశాలలో మార్గదర్శి కార్యక్రమాన్ని అమలు చేసి ఉన్నత చదువులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. సబ్ కలెక్టర్,జనసేన నేత వంపూరి గంగులయ్య ప్రసంగించారు. గిరిజన విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదన్నారు.లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలన్నారు. అన్ని రంగాలలో విజయం సాధించాలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు. సర్వశిక్ష ఎపిసి డాక్టర్.స్వామి నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ఇంటర్మడియట్ అధికారి శంకరరావు,పలువురు ఎంఇఓలు, విద్యార్థులు, తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు





**అనకాపల్లి, పెనపవర్, జూన్ 9:**పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ %ం% జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో షైనింగ్ స్టార్స్ – 2025 అవార్డులను విద్యార్థులకు అందజేశారు. ప్రతిభ ఉన్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానం చేయడం చాలా సంతోషం కలిగించింది. విద్యార్థుల విజయం వెనుక అహర్నిశలు కష్టపడుతున్న తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థి చదువును పెట్టుబడిగా భావించి బంగారు భవిష్యత్తు కోసం కష్టపడాలి. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ %ం% అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, ఉమ్మడి విశాఖజిల్లా డీసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, జిల్లా %ూూ ాూజ% జయప్రకాశ్ మరియు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువ కథానాయకుడు అక్కినేని అఖిల్ రిసెప్షన్ కు కుటుంబ సమేతంగా హాజరైన అనకాపల్లి ఎం.పి



**అనకాపల్లి, పెనపవర్, జూన్ 9:**హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగార్జున కుమారుడు యువ కథానాయకుడు అక్కినేని అఖిల్, జైనాబ్‌ల వివాహ రిసెప్షన్ కు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదిక:

- 25 ఫిర్యాదులు స్వీకరణ -సత్వర పరిష్కారం కోసం ఆదేశాలులి





**అనకాపల్లి, పెన్ పవర్,జూన్ 9:** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత చర్యలు వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి.

ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావు స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను ఆత్మీయంగా విన్న ఆయన, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ జరపాలని, చట్టబద్ధ పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

“ప్రతి ఒక్క ఫిర్యాదిని న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడానికి పోలీసు విభాగం కట్టుబడి ఉందిని. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాంని,” అదనపు ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం అవగాహన ర్యాలీ



**పద్మనాభం పెన్ పవర్ జూన్ 9 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో భీమున్నిపట్టణం గవర్నమెంట్ హై స్కూల్ లో తల్లిదండ్రులకు మరియు పిల్లలకు పర్యావరణం మీద అవగాహన కల్పించి, పర్యావరణం కోసం ర్యాలీ చేసి, పిల్లలు పర్యావరణం కోసం చార్ట్ పైన బొమ్మలు వెయ్యడం జరిగింది. ఈ పర్యావరణం మీద పిల్లలు చార్ట్ పై బొమ్మలు వేసిన వాళ్లందరికీ మరియు ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులకు కూడా పార్టిసిపేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇందుకుగా ను ముఖ్య అతిథులుగా, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రామ ప్రసాద్,భీమున్ని పట్టణం కార్పొరేటర్ గంటా. నూకరాజు, గవర్న మెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమణ , జూనియర్ కాలేజ్ తెలుగు లెక్చలేరు రాం బాబు, మహిళా మండలి ఆర్పి నారాయణ మ్మ, స్కూల్ సెక్రటరీ లీల, కమ్యూనిటీ యూత్ లీడ ర్ అప్పన్న మ్యాజిక్ బస్ ట్రైనింగ్ కమ్ మోనిట రింగ్ ఆఫీసర్ దూడ.రమేష్ మ్యాజిక్ బస్సు యూత్ మెంట్స్ కే శారద, టి రమ్య, దుర్గ, రవణమ్మ, సాయి కుమారి పాల్గొనడం జరిగింది.

# యోగా జీవితంలో భాగం కావాలి

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం జూన్. 9 పపెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎంపీడీవో సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ఎల్విన్ పేట జంక్షన్ వరకు సోమవారం నాడు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక. మరియు ఆరోగ్యవంతులుగా జీవించాలంటే దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సాల్మన్ రాజు ఎమ్మార్వో, శేఖర్. పంచాయతీ, సచివాలయ, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో యోగాంధ్రపై అవగాహన ర్యాలీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 9:** ఈ నెల 21వ తారీఖున విశాఖపట్నం బీచ్ రోడ్ లో నిర్వహించే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమానికి మద్దతుగా 12 వ వార్డు లో గల సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా అనేక వ్యాధులు దూరమౌతాయని. యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో దినచర్య కావాలని,యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరు యోగ యోగ నేర్చుకోవాలని ర్యాలీ ద్వారా అందరికి తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు వార్డు అధ్యక్షులు గాడి సత్యం,జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.వార్డు జనసేన అధ్యక్షులు పొట్టి అప్పారావు కూటమి నాయకులు రాగుల తిమోతి, గోపల్లి రామకృష్ణ, పందిరి నర్సింగ్, రాపర్తి గణపతి,ధనాలఈశ్వర్రావు,పైడి మల్లేశ్వర్రావు,అరటికట్ల రాజు,బాల,బండారుశంకర్రావు, రావి శ్రీనివాసరావు, కాంతారావు.అప్పారావు.నాగరాజు, కమ్యూనిటీ హెల్త్ విజిటర్స్ జగదీశ్వరి.ఆర్పీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య

- 3 పేజి తరువాయి



పెహల్గావ్ మారణకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో మురళీనాయక్ ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే భారత్ నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు బార్డర్ లో మనకోసం నిలబడుతున్నారు వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి మోడీజీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ లోకేష్ విద్యార్థులతో కలసి నినదించారు.

డ్రీమ్ వాల్ పై విద్యార్థుల జీవిత లక్ష్యాలు

ఈ సందర్భంగా డ్రీమ్ వాల్, యాంబిషన్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై విద్యార్థినీ, విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తీకరించారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయి దేశానికి సేవచేస్తానని భీమిని ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని జి.జితు, ఐఎఎస్ అధికారిని అవుతానని జి.జగదీష్, టీచర్ నై ఉత్తమ పౌరులను తయారుచేస్తానని భీమిని కెజిబివి జూనియర్ కాలేజి విద్యార్థిని సిహెచ్ ప్రియాంక, ఇంజనీరింగ్ చదివి దేశాభివృద్ధిలో కీలకమైన రోడ్లు వేస్తానని బోదెల జ్యోత్స్న తమ జీవిత లక్ష్యాలను వాల్ పై రాశారు. డాక్టర్ అయి పేదలకు సేవచేస్తానని నిడగల్లు జడ్ పిహెచ్ ఎస్ స్కూలుకు చెందిన ఆర్.ప్రజ్ఞ, ఎఐ ఇంజనీర్ అవుతానని పాలకొండ తమ్మినాయుడు స్కూలుకు చెందిన వావిళ్లపల్లి గాయత్రి, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదివి చాట్ జిపిటి వంటి నవీన ఆవిష్కరణలు చేస్తానని పాలకొండ సత్యసాయి జూనియర్ కళాశాలకు చెందిన కొమరపు గుణశ్రీ తెలియజేశారు. తల్లిదండ్రులను బాగా చూసుకుంటా గ్రాటిట్యూ డ్ వాల్ పై పలువురు విద్యార్థులు తమ ఉన్నతికి కారకులైన వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తాను పిహెచ్ డి చేసి పేరెంట్స్ ను బాగా చూసుకుంటానని కోటిపాం జడ్ పిహెచ్ ఎస్ కు చెందిన కె.లోకేష్ తెలుపగా, పాలకొండకు చెందిన ప్రహర్షిణి మంత్రి లోకేష్, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపగా, తమపై ప్రత్యేకశ్రద్ధ వహించి, ప్రోత్సహిస్తున్న చంద్రబాబు, లోకేష్ లకు రుణపడి ఉంటానని పాలకొండ సత్యసాయి కాలేజికి చెందిన కొమరపు గుణశ్రీ గ్రాటిట్యూడ్ వాల్ పై రాశారు. వాల్స్ పై విద్యార్థులు రాసిన మనోభావాలను ఆసక్తిగా చదివిన లోకేష్... విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికాశుక్లా, కళాశాల విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ ప్రజా గాయకుడు గద్దరన్న ను కలిసిన డా.తెడబారికి సురేష్.



**హుకుంపేట పెన్ పవర్ మే 9** డా.వైయస్ఆర్ టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.తెడబారికి సురేష్ కుమార్. హైదరాబాద్ లోని నల్గొండ ప్రజా గాయకుడు గద్దరన్నను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించిన వైయస్ఆర్‌సీపీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు, గద్దరన్నతో కాసేపు ముచ్చటించ్చారు, ఆయనను మనస్ఫూర్తిగా ప్రేమించి ప్రజా ఉద్యమాలకు సంబంధించిన పాటల గురించి మాట్లాడుకున్నారు..

## చెట్టు కూలి విరిగిపడ్డ విద్యుత్ స్తంభం





**డుంబ్రిగూడ, పెన్ పవర్, జూన్ 9:**–మండల కేంద్రంలో గల పై వీధి కాలేజీకి వెళ్లే రహదారి యందు హఠాత్తుగా నీలగిరి చెట్టు విరిగిపడి విద్యుత్ తీగల పైన పడటంతో విద్యుత్ స్తంభం విరిగి ఆటో పైన పడడం తో ఆటో మొత్తం నుజ్జు నుజ్జు అయింది.ఆ సమయంలో చుట్టుపక్కల జన సంచారం లేనందున పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. అలాగే ఆటో బాధితుడు కి నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రమాదం వలన కొన్ని గంటలు విద్యుత్ కి అంతరాయం కలిగింది. స్థానికుల సమాచారం మేరకు విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశంకు హుటా హుటిన చేరుకొని రిపేరు చేశారు.

## మత్స్యకారులు” పుస్తకం ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.

- సముద్రంలో కెరటాలాంటివి జాలర్ల జీవితాలు.
- పిక్కి కోదండరావు మహాకావ్యాన్ని అందించారు.



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 9 :**సముద్రంలో ఉప్పొంగే కెరటాలు మాదిరి తమ మత్స్యకారులు జీవితాలు ఆటుపోటులను ఎదుర్కొంటారని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమా ర్ అన్నారు. పిక్కి కోదండ రావు రచించిన పుస్త కాన్ని ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం వాసుపల్లి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల గురించి ఎంతో క్లుప్తంగా రాసిన కోదండరావుకు, పశ్చిమగోదావరి జిల్లా తణుకు అంబేద్కర్ సాహిత్య అకాడమీ మురాల నవీన్ కుమార్ లకు అభినందనలు తెలియజేశారు. పుట్టుక– వికాసం –అభివృద్ధి అంశాలపై వారు పడుతున్న ఆవేదన, జీవనశైలి పై పుస్తక రూపం లో విడుదల చేయడంఅభినందనీయమన్నారు.

మత్స్యకారుల కష్టాన్ని, అనుభవించే ఆనంద క్షణాలను కూడా అక్షర రూపంలో చూపించార న్నారు. ఈ గ్రంథం ఒక కులం చరిత్రను ఎత్తిచూ పడం కాదన్నారు. వారి కన్నీటి గాథల్ని మనకె న్నడు మరిచిపోలేని విధంగా మహా కావ్యాన్ని అందించారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపా రు.ఈ మత్స్యకారులంటే కేవలం సముద్రంలో వేటకు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వారిలో వారు కూడా ప్రముఖ పాత్ర వహించారన్నారు.మత్స్యకారుల పిల్లలు భవిష్యత్తు మెరుగుపడాలని,వారు బా గా ఉన్నత చదువులు అభ్యసించి, వారికివా రే మత్స్యకారుల తలరాతలు మార్చుకునే విధం గా ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ర్యాలీ దామనపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహణ







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దామనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లింగవరం గ్రామంలో సోమవారం ఉదయం "యోగాంధ్ర" కార్యక్రమం కింద యోగా అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మరియు పాల్గొన్న అధికారులు ప్రజలకు యోగ గురించి చక్కటి సందేశాన్ని ఇచ్చారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని వివరించారు. యోగాను జీవన శైలిగా స్వీకరించడమే ఆరోగ్యానికి బాటగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్ఫూర్తిదాయక నినాదాలు ప్రాచుర్యం పొందాయి. జీవన మార్గం – యోగ,ఆరోగ్యానికి మార్గం – యోగ,ప్రతి రోజు యోగ – ఆరోగ్యానికి బాట,యోగ తో జీవితం – ఆనందం,యోగ ద్వారా – మనస్సుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం,యోగ పాటించు – వ్యాధులను పోగొట్టు,మనస్సు జయించాలి అంటే – యోగాయే మార్గం,యోగ శరీరాన్నే కాదు – జీవితాన్ని మార్చుతుంది. రోజుకు కొద్దిసేపు అయినా యోగకి సమయం ఇవ్వండి – జీవితమంతా ఆరోగ్యంగా ఉండండి. శరీరానికి శక్తి, మనస్సుకు ధైర్యం – యోగా ఒక శక్తివంతమైన ఆయుధం అంటూ నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, మహిళా పోలీస్ భారతి, సచివాలయ సర్వేయర్ బుజ్జిబాబు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, సచివాలయ ఏఎన్ఎం శాంతి, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఓ మంచి ప్రయత్నంగా నిలిచింది.

## దువ్వాడ పోలీస్ స్టేషన్ లో విదులు నిర్వహించి రిటైర్మెంట్ అయిన సిబ్బందికి ఘన సత్కారం



**గాజువాక :పెన్ పవర్, జూన్ 09:** దువ్వాడ పోలీస్ నందు పనిచేసి, రిటైర్మెంట్ అయిన హెచ్ సీ-1105 పి. వరహాల రాజు కి , హెూమ్ గార్డ్ రత్న కుమార్ హెచ్ జి -159 ను , దువ్వాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు గారు, ఎస్సైలు శ్రీనివాసరావు, ఎల్. శ్రీనివాసరావు , దువ్వాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది రిటైర్మెంట్ అయిన వారికి సన్మాన సత్కారం నిర్వహించి, పోలీస్ శాఖలో వారి యొక్క విశిష్ట సేవలను కొనియాడారు. అదే విదంగా, హెూమ్ గార్డ్ రత్న కుమార్ హెచ్ జి - 159 కి , ఇన్స్పెక్టర్ కే. మల్లేశ్వర రావు, ఎస్సైలు డి. శ్రీనివాసరావు, ఎల్. శ్రీనివాసరావు దువ్వాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి అతనికి 30,000/- రూపాయలు ఆర్థిక ఆసరా అందిచారు. అంతేకాక, దువ్వాడ పోలీస్ స్టేషన్ నందు విదులు నిర్వహించి వేరు వేరు పోలీస్ స్టేషన్ లకు బదిలీ పై వెళ్ళిన ఇతర సిబ్బందిని సత్కరించి వారి సేవలను కొనియాడారు.

## రహదారి పై మురికి నీరు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- మార్కెట్ వద్ద కాలువ సమస్య పరిష్కారం చెయ్యాలి



**భీమిలి,పెన్ పవర్, జూన్ 9 :**
మధురవాడ రోజువారీ మార్కెట్ వద్ద కాలువ పొంగి రహదారి పై మురికి నీరు ప్రవహిస్తుండ టం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయా లనీ కోరుతూ సిపిఎం నాయకులు ప్రజా వాణీ కార్యక్రమంలో జెడ్ సి కనక మహా లక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డీ అప్పలరాజు, పీ రాజు కుమార్ మాట్లాడుతూ ఈ రహ దారి నుండి సుమారు 10 కాలనీల ప్రజలు ప్రయాణం చేస్తూ ఉంటార నీ తెలిపారు. మార్కెట్,ఇతర అవసరాల నిమిత్తం వేల సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారని, ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని ఈ ఆసుపత్రి పనిమీద మధురవాడ చుట్టుప్రక్కల గ్రామాలు, కాలనీల నుండి రోగులు నిత్యం వస్తుంటారని వీరంతా మురుగు రహదారి పై కి రావడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,అలాగే అస్వస్థతకు గురవుతున్నారని
తెలియ చేసారు.వెంటనే శిథిల మైన కాలువను తొలగించి నిర్మాణం చేయాలని కోరారు.కాలువ లో పూడికలు తొలగించి ప్రస్తుత సమస్య పరి ష్కారం చేయాలనీ కోరారు.

## అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు తగదు



- నర్సీపట్నం పియస్ లో మహిళల పిర్యాదు
- సంబందిత జర్నలిస్టులను అరెస్ట్ చెయ్యాలని డిమాండ్

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 9) :** ఈనెల 6న సాక్షి ఛానల్ లో ప్రసారమైన డిబేట్‌లో అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణరాజు లపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో నాతవరం మండలం ఎర్రవరం గ్రామ సర్పంచ్ సత్యవతి, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, నియోజకవర్గానికి చెందిన మహిళలు నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇన్‌చార్జ్ సీఐ రేవతమ్మ, ఎస్సై రమేష్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూ,
ఈనెల 6న సాక్షి ఛానల్ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న కొమ్మినేని శ్రీనివాసరావు మరియు కృష్ణరాజు అమరావతి దేవతలకు రాజధాని కాదు, వేశ్యలకు రాజధాని అని చేసిన వ్యాఖ్యలు మమ్మల్ని తీవ్రంగా క్షోభకు గురిచేశాయన్నారు. ఆ వ్యాఖ్యల ద్వారా ప్రత్యేకంగా దళిత మహిళలను లక్ష్యంగా చేసుకుని అవమానించేలా మాట్లాడడమే కాక మాతో పాటు సమాజ%శ% సిగ్గుపడేలా వ్యాఖ్యానించారన్నారు.
అమరావతిలో ఉన్న బౌద్ధ మతస్తూప ప్రాముఖ్యతను తక్కువ చేసి, హిందూ మత దేవతలను అవహేళన చేసేలా చేసిన వ్యాఖ్యలు మతపరమైన చిచ్చుకు దారితీయవచ్చు అని వారు పేర్కొన్నారు.
చేబ్రోలు కిరణ్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త భారతి రెడ్డిని తప్పుగా మాట్లాడినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసి అరెస్టు చేయించారు. అదేవిధంగా వీరిని అరెస్ట్ చెయ్యాలని అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రాంతీయ, మత, సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో చేయబడ్డట్టు అనిపిస్తోంది. అమరావతి వేశ్యలకు రాజధాని అని పేర్కొనడం ద్వారా దళిత మహిళలను అవమానించడమే కాకుండా, అమరావతి ప్రజల గౌరవం, ఆ ప్రాంతానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను హీనపరిచే ప్రయత్నమైందన్నారు.
సాక్షి ఛానల్ యాజమాన్యం, పాల్గొన్న జర్నలిస్టులు కలసి అమరావతి రాజధాని పరువు హననం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దళిత మహిళల పట్ల జరిగిన ఈ అన్యాయానికి సంబంధించి సాక్షి ఛానల్ యాజమాన్యంపై మరియు సంబంధిత జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, మండల నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు సహా నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జర్రెల పంచాయతీ రహదారి సమస్యపై అన్ని పార్టీలు ఒకటిగా

అధికారుల నిర్లక్ష్యంపై మండల జనసేన నేత పొత్తూరు విష్ణుమూర్తి ఆగ్రహం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 9:**76 సంవత్సరాల స్వాతంత్రం గడుస్తున్నా, ఇంకా సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు కష్టాల పాలవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలానికి చెందిన జర్రెల పంచాయతీలో రహదారి సమస్యపై అన్ని పార్టీ నాయకులు ఏకమయ్యారు. జర్రెల ప్రధాన రహదారితోపాటు పంచాయతీకి చెందిన గ్రామాల రహదారులను తక్షణమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ, "ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్రెల రహదారి సమస్య మాత్రం అదేలా కొనసాగుతోంది. అధికారులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం రహదారుల పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తున్నా, అవి కార్యరూపం దాల్చడంలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వెంటనే ఆపకపోతే, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. "గుంతలతో నిండి ఉన్న రహదారి వల్ల బస్సులు నడవడం కూడా కష్టంగా మారింది. ఇది ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది," అన్నారు విష్ణుమూర్తి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి. నాగరాజు, ఎంపీటీసీ అడపా లోవకుమారి, జనసేన నేతలు ఎం. శ్రీనుబాబు, టిడిపి నాయకులు బాబురావు, కొండబాబు, రంగారావు, వైసిపి నేతలు చిన్నబ్బాయి, స్వామినాదం గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జర్రెల పంచాయతీకి అభివృద్ధి అతి దూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు వస్తున్నారు కానీ సమస్యకు పరిష్కారం చూపడం లేదు అని మండిపడుతున్నారు. రానున్న రోజుల్లో అధికారుల సహకారం లేకపోతే, ఆందోళన తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

## కింగ్ జార్జ్ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి బాధ్యతలు స్వీకరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 9 :**
కింగ్ జార్జ్ ఆసుపత్రి నూతన సూపరింటెండెం ట్‌గా అదనపు డీఎంఈ క్యాడర్ లో ప్రసూతి, స్త్రీల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఐ. వాణి, బాధ్య తలు స్వీకరించారు. సోమవారం సాయంత్రం 4:30 గంటలకు ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ %ఒ% హెచ్ఓ డి డాక్టర్ పి. శివానంద నుండి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతల అప్పగింత కార్యక్రమానికి హాజరైన ఆసుపత్రిలోని ముఖ్య అధికారులు మరియు సిబ్బందిలో సీఎస్ఆర్ ఎంఓ డాక్టర్ యు. హరి ఎండి హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్), అడ్మినిస్ట్రేటర బి.వి. రమణ , డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ జి. మెహర్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్ట ర్.డి. రాధాకృష్ణన్, డాక్టర్ వి. రవి, డాక్టర్. ఎల్. లోకనాథ్ రావు, డాక్టర్ జి. వాసవి లత, అసి స్టెంట్ డైరెక్టర్ బి.ఎస్. సుమతితో పాటు ఇతర వైద్య మరియు మినిస్టరియల్ సిబ్బంది ఉన్నా రు. అదనపు డీఎంఈ క్యాడర్ లో సూపరింటెం డెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వా త డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ రోగుల సంరక్ష ణ, ట్రీట్మెంట్ ప్రమాణాలను మెరుగుపరచడమే తన ముందున్న ప్రథమ లక్ష్యమని, తద్వారా కేజీహెచ్ ఉన్నతి సాధించి మరియు ఇతర సం స్కరణల ద్వారా ఆసుపత్రి ప్రతిష్టను ఇనుమ డింపజేయడం లో అందరి సిబ్బందీ సహాయ సహకారాలు అందజేయాలని తద్వారా కేజీహె చ్ ను మరింత ఉన్నతికి తీసుకెళ్దామని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి




విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 9** :విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
జూన్ 9, సోమవారం నాడు నిర్వహించారు.
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లా డి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో
చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 41 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన
ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 13, కుటుంబ కలహాలకు సంబంధించినవి 9, మోసాలకు పాల్పడినట్లు 5, ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నా రు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశా లను పరిశీలించాలని, వాటి పూర్వాప రాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైన ట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పం దించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదా రుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్. కే.చౌదరి,డిసిఆర్బి సిఐ బి.సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవ అవగాహన ర్యాలీ

- యోగ ఆవశ్యకతను తెలియపరుస్తూ ప్లకార్డు చేతబట్టిన: కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ.



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 9:**జోన్ 2 పరిధిలో 13వ వార్డు ఆరిలోవ చివరి బస్ స్టాప్ నుంచి స్థానిక కూటమి నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువత పెద్ద ఎత్తున కలిసికట్టుగా యోగ ఆవశ్యకతను తెలియపరుస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ డే వేడుకలకు మద్దతుగా 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ మరియు వార్డు అధ్యక్షుడు పోత్రకొండ ధర్మారావు. యోగ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు పై అవగాహన కల్పిస్తున్న కేంద్రాలలో పాల్గొని, యోగాసనాలువేయాలని యోగ ద్వారానే శారీరక మానసిక ఒత్తిడికి కురికాకుండా ఉండవచ్చునని అవగాహన కల్పిస్తూ ర్యాలీలను నిర్వహించారు.
వార్డులో ప్రధాన వీధిలలో తిరుగుతూ ప్రజలకు చైతన్యం కలిగించారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు కార్యకర్తలు,పలు విభాగాల సచివాలయం సిబ్బంది, అర్పిలు,డ్వాక్ర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారము




మంత్రి డోలా బాల వీరాంజనేయులు




**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 9 :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షైనింగ్ స్టార్స్ 2025 కార్యక్రమంలో భాగంగా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాల్లో మంత్రి డోలా బాల వీరాంజనేయులు, ఎంపీ శ్రీ భరత్, మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, గండి బాబ్జి, జిల్లా కలెక్టర్ పాల్గొని, చదువులో ప్రతిభ కనబరిచిన 121 విద్యార్థులకు నగదు పురస్కారము మరియు మెడల్స్, సర్టిఫికెట్ తో సత్కరించి అభినందించారు.

## విద్యార్థులుకు ఆట పాటల ద్వారా బోధన

- కురుపాం మార్కెట్ మెయిన్ రోడ్ లో " ది ఐ స్కూల్ ప్రారంభం
- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, ఫన్ పవర్, జూన్ 9 :**కురుపాం మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న వైజాగ్ ఎంపోరియం ఎదురుగా " ది ఐ స్కూల్ " నుఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదు గా ప్రారంభించారు .ఈ సందర్భంగా ప్లే గ్రూప్, నర్సరీ, కేజీ వన్, కేజీ టు అడ్మిషన్లు కల్పిస్తున్నా మని, విద్యార్థులకు నాణ్యమైన బోధన కల్పిస్తా మని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆట పాటల ద్వారా బోధన చిన్న నాటి నుండి అలవర్చుకోవాలని తెలియజేశా రు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్ గారు, జనసేన పార్టీ నేత శ్రీమతి సింహాచలం గారు, స్థానిక వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు తాతారావు గారు, బిజెపి అధ్యక్షులు రాజుగారు, పెద్దలు సత్యనారాయణ గారు, తాతారావు గారు, కోటమ్మ గారు, కూటమి నేతలు పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 68 వినతులు
- జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జూన్ 09 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 68 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాల యం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 68 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 17, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 15, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 03, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఁ% అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 34, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 68 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, గోవిందరావు, శ్రీనివాసరావు, డిసిపి లు రామమోహన్, హరిదాస్, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, విజయ శంకర్ , సివిఒ డా.ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ హను మంతరావు, ఎసిపి లు రామలింగేశ్వర రెడ్డి, ఝాన్సీ లక్ష్మి, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## కొండ రాజీవ్ గాంధీని పరామర్శించిన - కె .కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 9 :**ప్రమాదంనికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుం టున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీని విశాఖ పట్నం పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు సోమవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సమీపంలో గల అఫీషియల్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొండా రాజీవ్ గాంధీ ని పరామర్శించిన వారిలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి గారు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి , మహిళ విభాగం అధ్యక్షు రాలు పేడాడ రమణకుమారి, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు , సీనియర్ నాయకులు సతీష్ వర్మ, కిరణ్ రాజు, జీలకర్ర నాగేంద్ర, శ్రీదేవి వర్మ, గాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సామాజిక భద్రతను సైతం కల్పించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం





- నయవంచన పాలనను పార్లమెంటులో నినదిం చాలి:వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కే కే రాజు!

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 9 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న నయవంచన పాలనను మరోమారు ప్రపంచానికి తెలిసేలా పార్లమెంటులో నినదిం చాలని,ఈ దయనీయమైన పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక భద్రతను సైతం కల్పించలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం ఉందని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్ క్యాప్ మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ ఉత్తర ని యోజకవర్గం సమన్వయకర్త,ప్రముఖ వ్యాపా రవేత్త కే కే రాజు అన్నారు,విశాఖ నగరం నడిబొడ్డున ఉన్న మద్దిలపాలెం వద్దనున్న,కృష్ణ కళాశాల రోడ్డులోనున్న జిల్లా పార్టీ కార్యాల యంలో వైయస్సార్సీపీ పీఏసీ సభ్యులు, పార్ల మెంటు(రాజ్యసభ)సభ్యులు,ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్(జడ్పీ)మాజీ కార్యనిర్వణాధి కారి(సీఈవో)గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కే కే జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ వైయస్సార్సీపీ పీఏసీ సభ్యు లు,రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ఒక మంచి రాజకీయవేత్త గానే కాకుండా.. అంతకు ముందే ఒక మంచి ప్రభుత్వాధికారిగా మంచి పేరు ప్రఖ్యాతులను సంపాదించుకున్న మహో న్నత వ్యక్తని,అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధి విషయంలో ఉత్తరాంధ్రకి మరి ము ఖ్యంగా విశాఖపట్నం జిల్లాకు చేస్తున్న అన్యా యాన్ని ఒక ప్రజాప్రతినిధిగా పార్లమెంటు సాక్షిగా ప్రశ్నించాలని,అంతేకాకుండా తన పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి నిధులను విశాఖ జిల్లాకే వినియోగించాలని కోరారు,కార్యక్రమ నిర్వాహకులు,రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు మాట్లాడుతూ" మహానేత"దివంగత ము ఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో రాజకీయరంగంలోకి అడుగు పెట్టిన నేను,నాటి నుంచి నేటి వరకు నిత్యం కార్యకర్తలకు అందు బాటులో ఉంటున్నానని,ఎప్పుడు ఎవరు పిలిచి నా అన్ని కార్యక్రమాలకు హాజరవుతూ..మీలో ఒక్కడిగానే ఉంటూ..మీ అందరికీ అండగా వె న్నంటి ఉండటం జరుగుతుందని పార్టీ శ్రేణులు హర్షధ్వానాలు కేరింతలు నడుమ సగౌరవంగా తెలియజేశారు,రాజకీయ భీష్మాచార్యులు, లోకల్ హీరో,వైయస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జన హృదయ విజేత, మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి,వైయస్సార్సీపీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహ న్ రెడ్డి సుపరిపాలనలో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరిగింద ని, జగనన్న సుపరిపాలననే రాష్ట్ర ప్రజలు కోరు కుంటున్నారని పార్టీ శ్రేణులు హర్షధ్వానాలు కేరింతలు నడుమ సగౌరవంగా తెలియజేశా రు,

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర,వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు,శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి,ఎమ్మెల్సీ డాక్టర్.కుంభా రవిబాబు,సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్,తిప్పల దేవన్ రెడ్డి,మొల్లి అప్పారావు,మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ కుమార్,తిప్పల గురుమూర్తి రెడ్డి,వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నేత,ఐఎన్టీయూసీ జాతీయ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్,నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ కాటమూరి సతీష్,పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు గుడిమెట్ల రవికుమార్(రవి రెడ్డి),రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పేర్ల విజయచందర్,స్టీల్ వైయస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ),డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చినతల్లి,పార్టీ ముఖ్య నాయుకులు పీవీఎస్ఎన్ రాజు(ఉడా రవి),రొంగలి జగన్నాధం,గొలగాని శ్రీనివాస రావు,రవి రాజు,నడింపల్లి కృష్ణంరాజు,పిన్నమనేని సతీష్ వర్మ,ద్రోణంరాజు శ్రీ వత్సవ,ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొల్లి నూక రెడ్డి,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కర్రి రామారెడ్డి,పేడాడ రమణీ కుమారి,వంకాయల మారుతీ ప్రసాద్,సనపల రవీంద్ర భరత్,బోని శివరామకృష్ణ,బర్కత్ అలీ,సకలభక్తుల ప్రసాదరావు,బోండా ఉమా మహేశ్వరరావు,దేవరకొండ మార్కెండేయులు, పీలా ప్రేమ కిరణ్,రాయపురెడ్డి అనిల్ కుమార్, దిలీప్,కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత,సాడి పద్మా రెడ్డి,కరజాడ వెంకట నాగ శశికళ,మువ్వ లక్ష్మీ సురేష్,కతారి అనిల్ కుమార్ రాజు,కొండబాబు,అల్లు శంకర్ రావు,వావిలాల ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,డాక్టర్.పిండి వెంకట సురేష్(పీవీ సురేష్),డాక్టర్.గుండపు నాగేశ్వరరావు(జీఎన్ఆర్),రాష్ట్ర,జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు నీలపు కాళిదాస్ రెడ్డి,పల్లా దుర్గారావు,అల్లంపల్లి రాజబాబు,వెంపాడ శ్రీనివాస్ రెడ్డి,కిరణ్ రాజు,డాక్టర్.మంచా నాగ మల్లీశ్వరి,ఆల్ఫా కృష్ణ,పాత్రేటి ఊర్వశి,సత్యాల సాగరిక,బెందళం పద్మావతి,నీలి రవి,అప్పన్న,జిల్లకర్ర నాగేంద్ర,శ్రీదేవి వర్మ,జ్యోతి,గంగా మహేష్,కొట్యాడ సూర్య,మహేష్ బాబు,పల్లా పెంటారావు,వానపల్లి ప్రసాదరావు,దేవాడ శ్యామ్ రెడ్డి,మహిళలు,గృహిణులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ముందుగా భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షు లు"బాబాసాహెబ్"డాక్టర్.బీఆర్అంబేద్కర్,"మహానేత"ప్రజా సంరక్షక పరిపాలకులు,దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్.వైయస్ రాజశేఖ రరెడ్డి కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులుగా నియమితు లైన రాష్ట్ర నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కే కే రాజు,పార్టీ పీఏసీ సభ్యులుగా నియమితులైన రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు లకు పార్టీ శ్రేణులు దుశ్శాలువ,జ్ఞాపిక,గజమాలలతో ఘ నంగా సత్కరించి హృదయపూర్వక అభినంద నలు శుభాకాంక్షలను తెలియజేశారు.

## చింతపల్లి లో యోగాంధ్ర క్యాంపెయిన్ ర్యాలీ





**చింతపల్లి పెన్ పవర్ జూన్9:-** చింతపల్లి మండల కేంద్రంలో యోగాంధ్ర క్యాంపెయిన్ గ్రామస్థాయిలో భాగంగా సోమవారం చింతపల్లిలో ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో జూన్ 21వ తేదీన జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన నిమిత్తం గ్రామస్తులతో ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. యోగ దినోత్సవం నాడు గ్రామస్థాయిలో అనేక మందిని సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, డాక్టర్ .ఉదయ్ సందీప్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఏవో కర్ణ, ఏపిఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్ సచివాలయ సిబ్బంది మరియు డ్వాక్రా మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతీ రోజు యోగా చేయడం వలన ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారు



ఐదవ వార్డులో యోగా అవగాహన ర్యాలీ కారక్రమం లో కార్పొరేటర్ మొల్లి హేమలతలి

**భీమిలి, పెన్ పవర్, జూన్ 9 :** ప్రతీ రోజు యోగా చేయడం వలన ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. సోమవారం నగరంపాలెం లో యోగ పై అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి రోజూ యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని,దీర్ఘకాలి క వ్యాధులున్న వారు యోగా చేయడం వలన ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఈనెల 21 వ తేదీ న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సుమారు 5 లక్షల మందితో చేపట్టబోతున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వాంద్రాశి అప్పలరాజు, నాగోతి సత్యనారాయ ణ,ఈగల రవికుమార్,నాగోతి అనిత,పెంట య్య,కృష్ణ, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ ఆర్ఐ ప్రదీప్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు శ్రీనివాస్, తరుణ్, రాధిక, డ్వాక్రా ఆర్పి ధనలక్ష్మి స్థానిక మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆర్బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 9 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి సోమవారం శ్రీ స్వామివారిని ముంబై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రాధాశ్యామ్ రాథో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు, ప్రధాన అర్చకలు సీతారామాచార్యులు, నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం కలిపారు. ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనం, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి, స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, ఆలయ ఈవో వెంద్ర త్రినాధరావు స్వామివారి ప్రసాదాలు, పటము బహుకరించారు.

## జోన్ 5 లో ఉత్సాహంగా యోగా ర్యాలీలు

- అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రజలంతా పాల్గొనాలని కోరిన జడ్సీ రాము



**ములగాడ ,పెన్ పవర్, జూన్ 9 :**మన విశాఖ నగరంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ జీవీఎంసీ జోన్ 5 45వ వార్డులో యోగా ఆంధ్ర ప్రజా చైతన్య ర్యాలీ సోమవారం ఉదయం తాటి చెట్ల పాలెం లో జరిగింది. ఈ వేడుకలకు జోన్ 5 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, స్థానిక కార్పొరేటర్ కంపా హ నో క్ గారు, జనసేన సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. జూన్ 21వ తేదీన బీచ్ రోడ్ లో జరిగే అంతర్జాతీయ యోగా వేడుకలకు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హాజరుకానున్నర న్నారు. ఆరోజు ఉదయం ఐదు గంటలకు నగర ప్రజలంతా బీచ్ రోడ్లు లో జరిగే యోగా వేడుకల కు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తాడిచెట్లపాలెంలోని పలు కాలనీలకు ఇంటింటికి వెళ్లి యోగా కోసం ప్రజల కు వివరించారు. అనంతరం వార్డు పరిధిలోని తాటి చెట్ల పాలెం జాతీయ రహదారి ప్రాంతం, 80 ఫీట్ రోడ్డు, బజార్ ,%ఎ%కైలాసపుర ప్రాంతాల్లో యోగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యు సి డి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పుణ్యవతి, జనసేన అధ్యక్షులు త్రినాధ్, బిజెపి శంకర్, ఆశీర్వాదం, జనసేన కార్యదర్శి పీలా హరిప్రసాద్ , టిడిపి అధ్యక్షులు భరణికాన రాజు, వాసుపల్లి రాజు, నరేష్ , మేరా, రత్నం కూటమి నాయకులు, సచివాల య కార్యదర్శులు ,సి ఓ లు , ఆర్ పి లు , స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బెహరా చేతుల మీదుగా వృద్ధులకు పండ్లు, ఫలహారం పంపిణీ



**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 9 :** పూర్వపు గోపాలపట్నం, జడ్పీ హైస్కూల్ పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ గౌరోజు సురేష్, వారి తండ్రి స్వర్గీయ గౌరోజు కృష్ణ 29వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 93వ వార్డు, ప్రహ్లాదపురం, శ్రీనివాస్ నగర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బెహరా భాస్కరరావు చేతుల మీదుగా పండ్లు, పలహారం అందజేశారు. ఈ సందర్భంగా బెహరా మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరికొంతమంది వృద్ధులకు, నిరాశ్రయులకు ఇటువంటి సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, కర్రి సత్తిబాబు, కింతలి విద్యా సాగర్, కామేష్, హరి, శ్రీను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన కోర్ కమిటీ పర్యటన

- బలభద్రంలో యువతతో మమేకం
- జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం



**చింతపల్లిపెన్ పవర్ జూన్ 9 :-** జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన కోర్ కమిటీ తాజంగి పంచాయితీలోని బలభద్రం గ్రామంలో పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా కమిటీ సభ్యులు గ్రామ యువకులతో ప్రత్యేకంగాసమావేశమయ్యారు.గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్న కోర్ కమిటీ

గ్రామంలోని వివిధ సమస్యలను, ఇతర ముఖ్యమైన విషయాలను యువకుల నుంచి కోర్ కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం మాట్లాడుతూ, గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి జనసేన పార్టీ అన్ని విధాలా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. యువత జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కమిటీ సభ్యులు గ్రామస్తులతో అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని గ్రామస్తులకు క్లుప్తంగా వివరించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజలకు మరింత చేరువవుతుందని, గ్రామ సమస్యల పరిష్కారానికి పార్టీ అండగా నిలుస్తుందని ఉల్లి సీతారాం పునరుద్ఘాటించారు.

గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా, జనసేన పార్టీ లక్ష్యాలను చేరుకునేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కోర్ కమిటీ సభ్యులు యువకులకు, గ్రామస్తులకు సూచించారు. ఈ పర్యటన గ్రామస్తులలో, ముఖ్యంగా యువతలో, పార్టీ పట్ల మరింత సానుకూల దృక్పథాన్ని కలిగించిందని జనసేన కార్యకర్తలు

అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కిముడు పండు ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణరావు, కార్యదర్శి చిన్ని రాజబాబు, సుర్ల వీరేంద్ర, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, కూడా రామకృష్ణ, కొర్ర కృష్ణ, గ్రామస్తులు, బుర్ర నూకరాజు, సుర్ల సింహచలం, కొర్ర కామరాజు, కొర్ర శివప్రసాద్, సెగ్గె నూకరాజు, సాలేబు సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 11 ఏళ్ల పాలనపై కేక్ కట్ చేసిన గొర్లె రామునాయుడు





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 9 :** ప్రధానమంత్రి మోడీ 11 ఏళ్ల పాలనపై పెందుర్తి భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో పెందుర్తి హెడ్ కోటర్, 96వ వార్డులో 11 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మోడీ నాయకత్వం వర్ధిల్లాలని స్లోగన్స్ చేశారు. సందర్భంగా కన్వీనర్ రామానాయుడు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోనే జాతీయ భద్రత, బిజెపిలో మోడీ సైనికుడిగా పని చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలన వలన భారతదేశంలో పేదరికం గణనీయంగా తగుముఖం పట్టింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నాలుగు రోజుల క్రితం ప్రకటించింది. 11 సంవత్సరాల క్రితం దేశంలో 22 శాతం తీవ్ర పేదరికం, నేడు 5.5 శాతం తగ్గిందని, ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందన్నారు. దేశంలో విద్యుత్ సౌకర్యం లేని 18 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం మోడీ నాయకత్వంలోనే అందించడం సాధ్యమైందని, ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైనిక శక్తిని ప్రపంచ దేశాలకు సాటి చెప్పారని, అన్ని రంగాలలో కేంద్ర బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలలో భారతదేశానికి ప్రత్యేక స్థానం కల్పించారని కొనియాడారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలలో మోడీని హీరోలా చూస్తున్నారని అన్నారు.

# సైనింగ్ స్టార్స్ అవార్డుప్రతిభా పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న నజీర్ భాషా

**చింతపల్లి పెన్ పవర్ జూన్9:-** చింతపల్లి ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ (2023-2025) కోర్సులో చదువుతున్న విద్యార్థి షేక్ నజీర్ భాషా (హాల్ టికెట్ నెంబర్: 2505213631) ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి చింతపల్లి గురుకుల కళాశాలకు గుర్తింపు తీసుకురావడంతో సైనింగ్ స్టార్ అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసింది.అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ కు సంబంధించి 19 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచినందుకు గాను సైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికయ్యారు. వారిలో చింతపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ నాజర్ వల్లి కుమారుడు షేక్ రఫీ, కరీమున్నిషా దంపతుల కుమారుడు షేక్ నజీర్ భాషా స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో (2023- 2025) విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించి అత్యధిక 1000 కి 914 మార్కులు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆ విద్యార్థి ప్రతిభను గుర్తించి సైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేశారు. సోమవారం అల్లూరి జిల్లా పాడేరు లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తెదేపా పాడేరు నియోజకవర్గం గిడ్డి ఈశ్వరి ల చేతుల మీదుగా మెడల్ వేయడంతో పాటు ప్రశంస పత్రం, నగదు బహుమతి (చెక్కు)ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం, కళాశాల అధ్యాపకులు నజీర్ భాషా ను అభినందించారు. కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం మాట్లాడుతూ నజీర్ భాషా సాధించిన విజయం తమ కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. విద్యార్థి కృషి, కుటుంబ సహకారం, అధ్యాపకుల ప్రోత్సాహం విజయానికి కారణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి షేక్ నజీర్ భాషా మాట్లాడుతూ తాను సాధించిన విజయానికి ప్రధాన కారణం నా గురువులు, కుటుంబం, మరియు కళాశాల వాతావరణం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నజీర్ భాషా తండ్రి రఫీ పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరన్స్ లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**వేపగుంట, పెన్ పవర్, జూన్ 9 :** జీవీఎంసీ, జోన్ 8, వేపగుంట జోనల్ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో స్వర్ణ ఆంధ్రవిజన్ 2047 పై వీడియో కాన్ఫరన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఆయనతో పాటు స్పెషల్ ఆఫీసర్ మాధవి, జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 - పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ తో పది సూత్రాలతో పేదరికం నిర్మూలించాలని, అదే విధంగా వాట్సాప్ గవర్నన్స్ సేవలు అందుబాటులోకి పూర్తిస్థాయిలో సీఎం ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

# పల్లె పల్లెలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు.



కొత్తవలస గ్రామం లో యోగాంధ్ర. కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 9 పెన్ పవర్.** దుడ్డుఖలు గ్రామ పంచాయతీ సర్పంచ్. నిమ్మకయ నీలావతి అధ్యర్యంలోయోగాంధ్ర మాస్ ర్యాలీకార్యక్రమము నిర్యహించారు.ఈ కార్యకమం లో భాగంగా ఆమె మాట్లాడుతు.యోగ. ధ్యానం. అనేది జీవితంలో ఒక భాగం కావాలి.యోగ వంటివి తరచు చేయడం వలన ఆరోగ్యం మానసిక ఉత్యహం తో ఉండవచ్చానని లీలావతి వివరించారు.ఈ కార్యక్రమానికి మన్యం జిల్లా బీ.జే.పి ఎస్.టి మోర్చా అధ్యక్షులు నిమ్మకసింహాచలం ముఖ్య అధితిధిగా పాల్గొన్నారు. ఆయన యోగాసనం చేసి చూపించారు. ఈ వయసులో కూడా ఇటువంటి యోగాసనం చేయగలుగుతున్నానంటే దీని వెనక ధ్యానం యోగ వంటివి అలవాటుగా మార్చుకోవడమేనని. ఆయన అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలు లకు ఎక్కువగా బానిసవుతున్నారు.వాటికి దూరంగా ఉండాలంటే ఇటువంటి యోగ వ్యాయమాలను అలవాటుగా మార్చుకుంటే మాదిగ ద్రవ్యాలకు దూరంగా ఉండవచ్చని యువతకు ఆయన ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి జీ.రామకృష్ణ సచివాలయ సిబ్బంది. సంతోషం. లత మరియు ఉపాధి హామీ సిబ్బంది.పి తిరుపతిరావు. ఎఫ్.ఎ.ఎన్.సత్యవతి ఎఫ్.ఏ.అంగన్వాడి వర్కర్స్.ఆశ వర్కర్స్. మరియు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ వరాహ లక్ష్మినృసింహస్వామివారి గరుడసేవ





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 9 :** సింహగిరి కొండపైన శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడసేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 9 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# వార్డ్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం

**గాజువాక పెన్ పవర్ , జూన్ 09:** జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ప్రధాన రోడ్ లో జరుగుతున్న అభివృధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్లపూడి ప్రధాన రోడ్ లో ఉన్న సెంట్రల్ లైటింగ్ అండర్ గ్రౌండ్ కేబుల్ డామేజ్ అవ్వడం వల్ల గత రెండు సంవత్సరముల నుండి లైట్లు వెలగడం లేదని ఈ సమస్యపై గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు నివేదిక సమర్పించడం జరిగిందని కానీ సమస్య పరిస్కారం అవ్వలేదని ఇప్పుడు ప్రభుత్వం మారిన అనంతరం నివేదిక సమర్పించగా అధికారులు స్పందించి కొత్త కేబుల్ వేయడం జరుగుతుంది.పనుల పట్ల నాణ్యత పాటించాలని, సకాలంలో జరుతున్న పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాటూరి రాము, పాల్గొన్నారు.





# అమరావతి వ్యాఖ్యలపై జగన్ భారతి సమాధానం చెప్పాలి






**అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులపై తెలుగుమహిళలు ఫిర్యాదు**

**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 9:** సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణరాజు లపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం మహిళ విభాగం ప్రతినిధులు అనకాపల్లి టౌన్ సిఐకు ఫిర్యాదు చేశారు.

సాక్షి ఛానల్ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న కొమ్మినేని శ్రీనివాసరావు మరియు కృష్ణరాజు 'అమరావతి దేవతలకు రాజధాని కాదు, వేశ్యలకు రాజధాని' అని చేసిన వ్యాఖ్యలు తీవ్ర క్షోభకు గురిచేశాయి," అని ఫిర్యాదుల అన్నారు.

ఈ వ్యాఖ్యలు ప్రాంతీయ, మత, సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో చేయబడ్డట్టు అనిపిస్తోంది. "అమరావతి వేశ్యలకు రాజధాని" అని పేర్కొనడం ద్వారా దళిత మహిళలను అవమానించడమే కాకుండా, అమరావతి ప్రజల గౌరవం, ఆ ప్రాంతానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను హీనపరిచే ప్రయత్నమైంది.

సాక్షి ఛానల్ యాజమాన్యం, పాల్గొన్న జర్నలిస్టులు కలసి అమరావతి రాజధాని పరువు హననం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దళిత మహిళల పట్ల జరిగిన ఈ అన్యాయానికి సంబంధించి సాక్షి ఛానల్ యాజమాన్యంపై మరియు సంబంధిత జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనికి జగన్మోహన్ రెడ్డి భారతి సమాధానం చెప్పాలని కోరారు

# స్వర్గీయ శ్రీ పల్లా సింహాచలంకి ఘన నివాళులు అర్పించిన గాజువాక టిడిపి శ్రేణులు.



**కార్మిక బంధు. పేదల పక్షపాతి పల్లా సింహాచలం**

**గాజువాక: పెన్ పవర్, జూన్ 09:** గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాజువాక పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు. 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు. 88వ కార్పొరేటర్ మొల్ల ముత్యాల నాయుడు. టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్. టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. పాల్తేటి పెంటారావు.. సైనీ. రామారావు. వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ. గోమాడ వాసు. సింగూరి అనంత జిల్లా మార్కెటింగ్ కమిటీ మెంబర్ స్వర్ణపుడి రాంబాయి. తమరి శివప్రసాద్. పంచదారలు ఉగ్రం. కలపల్లి శ్రీనివాస్ వర్మ. ముల్కపల్లి పెంటయ్య అధిక సంఖ్యలో మహిళలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు"గాలికే"





- 12 వ వార్డు కనకదుర్గా నగర్ రాజీవ్ నగర్ రోడ్లు కాలువల అభివృద్ధి వట్టిమాటేనా !
- ఒకరి పాలన ముగుస్తుంది మరొకరి పాలన సంవత్సరం పూర్తయింది
- ప్రజా ప్రతినిధులు వస్తారు వెళ్తారు అభివృద్ధి శూన్యం ఎక్కడి సమస్యలు అక్కడే

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 9:** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 12 వ వార్డు కనకదుర్గ నగర్ రాజీవ్ నగర్ కలిపే రహదారి కాలువలు రోడ్లు మరమ్మతు గురై ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలు పట్టని అధికారులు ప్రజాప్రతినిధులు. ఈ ప్రాంతంలో మరమ్మతులు గురైన కాలువలు రోడ్లు. నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉండే ఈ ప్రాంతా సమస్యలపై స్థానిక కార్పొరేటర్లకు ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారికున్న పాలన సమయం పూర్తవడం కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తయిన ఇంతవరకు అభివృద్ధి పనులు చేపట్టకపోవడం అడిగిన ప్రతిసారి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పడం జరుగుతుంది కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కాదు కదా స్ట్రక్చర్ పై తీసుకుని వెళ్లడానికి ఇరుకు మార్గం కావడం అత్యవసర సమయంలో ఆసుపత్రికి బాధితులను భుజాన వేసుకుని వెళ్లడం జరుగుతుంది. ఉదయం సమయంలో విద్యార్థులు స్కూలుకు వెళ్లే సమయంలో వాహనాల రద్దీ అదే సమయంలో చెత్తను తరలించేందుకు వచ్చే బండి కూడా దారి లేక ప్రజలుపలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. తరచూ యూజీడి పైప్ లైన్లు పూడిక నిండిపోవడం మురుగు పైకి రావడం ఇరుకుగా ఉన్న ప్రాంతా ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం తరచూ జరుగుతున్నా ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్థానిక కార్పొరేటర్ కు పట్టడంలేదు. కార్పొరేటర్ అందుబాటులో లేకపోవడం కూటమి నాయకులు స్పందించి సమస్యలను కొంతవరకు పరిష్కరించినప్పటికీ ప్రధాన సమస్యలు అలానే ఉండడం ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాప్రతినిధులు అధికారులు కనకదుర్గ నగర్ రాజీవ్ నగర్ ప్రధాన రోడ్లు కాలువలు యూజీడి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





# కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేక పోరాటాలకు సిద్ధంకండి

- వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం రాష్ట్ర కమిటీ నాయకులతో సమావేశం

**తాడేపల్లి: పెన్ పవర్, జూన్ 9:** ప్రజలకు మాట ఇచ్చి తప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేక పోరాటాలకు సంసిద్దంగా ఉండాలని వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం రాష్ట్ర కమిటీ నాయకులతో సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైయస్‌ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని బూత్ లెవల్‌నుంచి సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు.

సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే..

గ్రామస్థాయి వరకూ వైయస్‌ఆర్‌సీపీ కమిటీల నియామకం యుద్దప్రాతిపదికన పూర్తిచేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైయస్‌ఆర్‌సీపీ నిరసన గళం వినిపిస్తూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థులు, యువతకు చేస్తున్న అన్యాయం ఇలా ప్రతి అంశంపై పోరాటాలు, నిరసనల ద్వారా ప్రభుత్వం మెడలు వంచేలా పోరాడడం

అంకితభావం, కష్టపడేతత్వం, కెపాసిటీ ఉండే వ్యక్తులకు పార్టీ కమిటీల నియామకంలో ప్రాధాన్యత ఇవ్వాలి, రాజకీయంగా ఎదగడానికి ఇదే మంచి అవకాశం

ప్రజలకు మాట ఇచ్చి తప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేక పోరాటాలకు సంసిద్దంగా ఉండాలి

ప్రజలను విస్మరించి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను జనంలోకి తీసుకెళ్ళడంలో నియోజకవర్గ ఇంఛార్జ్‌లు సమన్వయంతో ముందుకెళ్ళాలి

అక్రమ కేసులు, వేధింపులను గట్టిగా ఎదుర్కుని కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగడదాం

## మహిళల రక్షణ గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

- పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్
- ప్రశ్నిస్తే కేసులతో వేధింపులు
- విపక్ష నేతలే లక్ష్యంగా రెడ్ బుక్ రాజ్యాంగం
- కూటమి పాలనపై మాజీ హెూంమంత్రి తానేటి వనిత ధ్వజం.
- తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి తానేటి వనిత
- రాష్ట్రంలో ఆడపిల్లలపై వరుస అఘాయిత్యాలు
- బాధితులను పరామర్శించడానికే తీరిక లేని హెూంమంత్రి
- కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం
- హెూం మంత్రి అనితపై తానేటి వనిత ఫైర్
- సాక్షి ఛానెల్ లో జర్నలిస్టు వ్యాఖ్యలకు వైయస్‌ఆర్‌సీపీకి సంబంధం లేదు
- అయినా వాటిని పార్టీకి ఆపాదించడం సరికాదు
- అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలి
- మాజీ హెూం మంత్రి తానేటి వనిత.

**తూర్పుగోదావరి జిల్లా: పెన్ పవర్, జూన్ 9:** రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణను పూర్తిగా గాలికొదిలేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపుతున్నారని మాజీ హెూంమంత్రి తానేటి వనిత మండిపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తైన నేపథ్యంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థి తన్మయి ఘటనపైనా, పశ్చిమగోదావరి జిల్లాలో ఎనిమిదేళ్ల బాలికపై అధికార పార్టీకి చెందిన వ్యక్తి అత్యాచారం పైనా హెూంమంత్రి కనీసం ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో బాలికను ఆరు నెలలుగా 14 మంది అధికార పార్టీకి చెందిన యువకులు అత్యాచారం చేసిన ఘటనలో ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

బాధ్యతగల హెూంమంత్రిగా శాంతిభద్రతలను పూర్తిగా గాలికొదిలేసిన అనిత కేవలం వైయస్ జగన్ ను తిట్టడానికి మాత్రమే ముందుంటారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడితే తప్పుడు కేసులు నమోదు చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సాక్షి ఛానెల్ చర్చాకార్యక్రంలో జర్నలిస్టు మాటలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని ఖండించినా వాటిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, సాక్షి ఛానెల్ కి ఆపాదించడం సరికాదన్నారు. హెూంమంత్రి అనిత గతంలో వైయస్.విజయమ్మ, భారతమ్మ మీద చేసిన అభ్యంతకరమైన వ్యాఖ్యలు అందరికీ గుర్తున్నాయని అన్నారు. ముందుగా తన వ్యాఖ్యలకు హెూంమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలు, యువతలు, చిన్నారుల పట్ల జరుగుతున్న అరాచకాలను ఆపి, బాధితులకు అండగా నిలబడి, వారిని ఆధుకోవాల్సింది పోయి... డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్న తీరును ఆక్షేపించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన గౌరవం మరే సీఎం ఇవ్వలేదని గుర్తు చేశారు. నామినేటెడ్ పనులు, పదవుల్లో 50శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించిన వైయస్ జగన్ గురించి మాట్లాడే అర్హత కూటమి నేతలు లేదని తేల్చిచెప్పారు.

కేవలం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడ్డం సరికాదన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వారికి మంచి చేయాల్సింది పోయి... పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఈ తరహా డైవర్షన్ కు పాల్పడ్డం సరికాదన్నారు. మీడియా ముందుకు వచ్చిన ప్రతిసారీ వైయస్ జగన్‌ను ఆయన కుటుంబాన్ని తిట్టడం తప్ప హెూంమంత్రికి మరో టాపిక్, సబ్జెక్టు లేకుండా పోయిందని ఆక్షేపించారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్న కూటమి నేతలు అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులను కక్ష సాధింపు చర్యలకు వాడడం సరికాదన్నారు. బాధిత మహిళల రక్షణ కోసం వైయస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లను అవమానపరిచేలా మాట్లాడిన కూటమి పార్టీల నేతలు... అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రద్దు చేయడాన్ని తప్పు పట్టారు. ఫలితంగా రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని... ప్రజలు, మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం

**కావలి పెన్ పవర్ - జూన్ 9**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి యస్ హరీష్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా సోమవారం చేవూరు గ్రామంలోని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు సూర్యకాంతి ద్వారా విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఉద్యోగులు రక్తదానం చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో 54 మంది రక్తదానం చేశారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది రక్తం సేకరించారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలి

### కావలి పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం



**కావలి పెన్ పవర్ - జూన్ 9**

రాజధాని మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన, అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కావలి పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం కోరారు. సోమవారం కావలి డిఎస్పీ శ్రీధర్ ను కలిసి సాక్షి ఛానెల్, అలాగే జర్నలిస్ట్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక్షి న్యూస్ ఛానల్ వేదికగా కే.ఎస్.ఆర్ లైవ్ షో లో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి మహిళల గౌరవమర్యాదలకు భంగం వాటిల్లేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి మానేజ్ మెంట్ వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. సాక్షి ఛానల్ లో రెచ్చగొట్టే విధంగా ట్రోల్స్ చేయడం, అమరావతిలోని ప్రజలే కాకుండా రాష్ట్రంలోని మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయని, దీని వలన మహిళా లోకం అసహనానికి గురైనదని అన్నారు. అమరావతి రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయమై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు.

## యోగ ఒక వెలుగు దాన్ని ఒక్కసారి వెలిగిస్తే మసకబారదు...

### ఎమ్మార్వో కృష్ణారెడ్డి... ఈవోపీఆర్డి భార్గవి వెల్లడి



**సీతారాంపురం పెన్ పవర్-జూన్ 9**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని తహసిల్దార్ కృష్ణారెడ్డి. పిఓపిఆర్డి భార్గవి ప్రారంభించారు. ప్రతిరోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారని తహశీల్దార్ క్రిష్ణా రెడ్డి,ఈవోపిఆర్డి భార్గవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి వీలుగా స్థానిక బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపిఆర్డి భార్గవి మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ నెల 21వ తేదీ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,ఏఎన్ఎంలు పొదుపు మహిళలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహోదరి జ్ఞాపకార్థం వస్త్రదానం అన్నదానం చేసిన ఐ.సాయి ప్రసాద్





**కావలి పెన్ పవర్ జూన్ 9**

కావలి పట్టణంలో న్యాయవాది వృత్తిలో ఉంటూ పేదలకు ఉచితంగా సేవలందిస్తూ, నిరంతరము పేద ప్రజల కోసం తపన పడే సహృదయం కలిగిన వ్యక్తి న్యాయవాది మరియు న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయమూర్తుల ఆదేశాల ప్రకారం ప్రతి గిరిజనప్రాంతాలలో అవగాహన కలిగిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ఇసకల సాయి ప్రసాద్ వారి సహోదరి జ్ఞాపకార్థం సందర్భంగా కావలి రూరల్ మండల ప్రాంతాలలో పేద గిరిజన కుటుంబాలకి అన్నదానము, వస్త్రధానము చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మా సహోదరి పేరుమీద మెమోరీ ట్రస్టు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు బడి ఈడు పిల్లలను బడికి పంపించండని తెలిపారు. లోకదాలత్ మెంబర్ ఎం. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు అన్నదానం వస్త్రదానం చేయడం మంచి కార్యక్రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాయి కృష్ణ, సాయి కిషోర్, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య









**కావలి పెన్ పవర్ జూన్ 9:**

నెల్లూరు లోని కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్ లో అత్యుత్తమ మార్కుల సాధించిన 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లను అతిధులు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మార్కులకు అందుకుంటున్న తొలి అవార్డులు ఇవి అని అన్నారు. సమాజంలోని అందరూ ఉన్నత స్థాయికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా రాణించాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ప్రజల కోసం శ్రమించే ప్రభుత్వం మనదని, అందరి మేలు కోసం 70 ఏళ్ల యువకుడు చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ప్రతి విద్యార్థి ఈ దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. రేపటి విజయం కోసం నేడు మార్గాలు వేసుకోవాలని, జీవితాన్ని మీరే ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. నేడు పడే కష్టం యాభై ఏళ్ల సుఖాన్ని తీసుకు వస్తుందన్నారు. ఓటమి నుంచి గెలుపును నేర్చుకోవాలని, పడినప్పుడే ఎదగడాన్ని నేర్చు కుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. తల్లితండ్రులకు పేరు తీసుకు వచ్చినప్పుడే సమాజం విలువను ఇస్తుందన్నారు. కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే విజయం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి, డిఈవో తదితరులు పాల్గొన్నారు.

## అళహరి సుధాకర్ పై కల్పిత కథనాలు తగువు

### ఆధారాలు ఉంటే నిరూపించండి -జనసేన నేతలు మండిపాటు



**కావలి పెన్ పవర్ - జూన్ 9**

కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ పై కల్పిత కథనాలు తగువని ఆధారాలు ఉంటే నిరూపించాలని అటువంటి వారిపై లీగల్ నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్ధమని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్ హెచ్చరించారు. సోమవారం ఆయన జనసేన నేతలతో కలిసి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అళహరి సుధాకర్ పై పార్టీ ఆఫీస్ కోసం తీసుకున్న బిల్డింగ్ కు రెంట్ చెల్లించటం లేదని,అలానే పోలీసులను ట్రాన్స్ఫర్ లు చేయిస్తానని డబ్బులు వసూలు చేసినట్లు కావలి కి సంబంధం లేని ఎక్కడో ఒక పత్రిక లో అసత్య కథనాలు వ్రాయించి వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఇలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఆఫీస్ బిల్డింగ్ ఓనర్ పోలీస్ రమేష్ ను అడిగితే చెప్తారని ప్రతి మూడు నెలలకు ఒకసారి ముందే రెంట్ చెల్లించి అగ్రిమెంట్ చేసుకుంటూ వేస్తున్నామని అది అబ్బద్ధం అయితే మీరు ఎవరైనా ఆయన చేత చెప్పించగలరా అని సవాల్ విసిరారు. అళహరి సుధాకర్ 2019 నుంచి ఇప్పటి దాకా తన సొంత నిధులతో పార్టీని నడుపుతున్నారని పార్టీ కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. కావలని ఎవరో వెనుక ఉండే బురద చెల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటి వల్ల ఒరిగేదేమీ లేదని తెలిపారు. అళహరి సుధాకర్ అంటే జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆయన ఏంటో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,అలానే మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ కార్యాలయం పెద్దలకు తెలుసుని దీని వెనుక మీరు ఎన్ని కుయిక్తులు పన్నినా అళహరి సుధాకర్ నిజాయితీ ముందు పనికి రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఐ టి కో ఆర్డినేటర్ పసుపులేటి బాలు,అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషికేశ్,పట్టణ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ మస్తాన్ నియోజకవర్గ మత్స్యకార ప్రెసిడెంట్ రవి, సాదు శ్రీధర్, పవన్, రాజేంద్ర ప్రసాద్,మందా శ్రీను,మురళి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక



**నెల్లూరు పెన్ పవర్ ప్రతినిధి జూన్ 9**

నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో ప్రారంభమైన షైనింగ్ స్టార్స్ - ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్లో 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దేశంలోని ఏ సీఎంకి రాని ఆలోచనలు ఎన్టీఆర్‌కు వచ్చాయి

### ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం లీడర్ గా రాణిస్తున్న లోకేష్ బాబు.
### తెలంగాణలోనూ టీడీపీ-జనసేన -బీజేపీ కూటమి అధికారం చేపట్టడం ఖాయం.
### సర్వేపల్లి శాసనసభ్యులు.... సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**వెంకటాచలం (పెన్ పవర్) జూన్ 09**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మాట్లాడుతూ......ఆస్ట్రేలియాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చి ఇక్కడి తెలుగు ప్రజలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది.నందమూరి తారక రామారావు 302 సినిమాల్లో నటించారు...అందులో 270 సినిమాలు హిట్ అయ్యాయి. 94 సినిమాలు 300 రోజులు ఆడగా, 185 సినిమాలు 175 రోజులు ఆడాయి. 1962లో నెల్లూరులో మా కుటుంబ పెద్దలు శ్రీనివాసమహల్ థియేటర్ ను ప్రారంభించారు. ఆ థియేటర్ లో ఎన్టీఆర్ నటించిన వెంకటేశ్వర మహత్యం సినిమాను చూడటం ఇంకా గుర్తుంది..ఇంకా అనేక సూపర్ హిట్ సినిమాలు చూశాం. 1983 నుంచి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాను. 1991లో దూబగుంట రోశమ్మ సారథ్యంలో మొదలైన సారా వ్యతిరేక ఉద్యమానికి అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ గా వ్యవహరించాను .ఉమ్మడి ఏపీలోని



అన్ని జిల్లాల్లో సారా వేలం పాటలు నిర్వహించగా, ఒక్క నెల్లూరు మాత్రం జరగకుండా అడ్డుకున్నాం. అప్పట్లో ఎన్టీఆర్ ను కలిసి ఉద్యమం గురించి వివరించాం. మా ఆహ్వానం మేరకు నెల్లూరుకు వచ్చిన ఆయన సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ఇచ్చిన ఆ హామీతో అప్రమత్తమైన అప్పటి కాంగ్రెస్ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండు నెలల్లోనే సారా నిషేధం అమలులోకి తెచ్చారు. 1994లో అధికారం చేపట్టగానే ఎన్టీఆర్ ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశారు. రాష్ట్రం ఆదాయం కోల్పోతుందనే ఆందోళన ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడ్డారు. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీకి ఓట్లు వేస్తే మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఆ మద్యంతోనే వ్యాపారం చేశాడు. సిట్ విచారణలో రూ.3200 కోట్ల కుంభకోణం జరిగిందని తేలింది. అనధికారికంగా జరిగిన విక్రయాలను లెక్కిస్తే ఏపీ లిక్కర్ స్కాం రూ.10 వేల కోట్లకు పైగానే మద్యం స్కామ్ జరుగుతోందని నేను 2019 నుంచి ఏటా ప్రెస్ మీట్లు పెట్టి చెబుతూనే వచ్చాను..ఈ రోజు సిట్ విచారణలో అదే తేలింది. నటుడిగా సినిమాల్లో అలుపెరగకుండా పనిచేసిన ఎన్టీఆర్ అధికారం చేపట్టగానే పేదలకు పింఛన్ ఇవ్వాలని సంకల్పించారు. ఒక్క పింఛనే కాదు..మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, సింగిల్ విండో వ్యవస్థ, మండలాల ఏర్పాటు, రైతులకు హార్స్ పవర్ కరెంట్ రూ.50కే తదితర ఎన్నో పథకాలు, వ్యవస్థలను ఆవిష్కరించారు. తెలుగు గంగ ప్రాజెక్టుతో ఆ రోజుల్లోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు కృష్ణా జలాలు కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు ప్రజలతో పాటు చెన్నైకి తాగునీరు ఇవ్వడం ఎన్టీఆర్ ఆలోచనలతోనే సాధ్యమైంది. దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలు ఎన్టీఆర్ కు వచ్చాయి. ఆ రోజుల్లో విమానంలో ప్రయాణిస్తుంటే పేదల ఇళ్లు శ్లాబులతో కనిపిస్తే అది ఏపీ అని ఒక కేంద్ర మంత్రి చెప్పారంటే ఎన్టీఆర్ చేపట్టిన పక్కా ఇళ్ల నిర్మాణం పుణ్యమే. రైతులకు 7 శాతం వడ్డీకే రుణాలు..సకాలంలో చెల్లిస్తే 5 శాతమే వడ్డీ వంటి పథకాలు అందించారు. ఎన్నో మంచి పనులు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అదృష్టం నాకు లభించింది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు మంత్రివర్గాల్లో మూడు సార్లు మంత్రిగా వ్యవహరించా, నారా లోకేష్ బాబుతోనూ కలిసి మంత్రిగా పనిచేశా..ఇప్పుడు వారితో కలిసి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా యువగళం పాదయాత్రతో లోకేష్ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టించి ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం హీరోగా నిలిచారు తెలంగాణలోనూ టీడీపీ -జనసేన- బీజేపీ కూటమి ఘనవిజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయంఅన్నారు.

## షైనింగ్ స్టార్ ప్రతిభ పురస్కారాలు అందుకున్న విజయ క్రాంతి విద్యార్థులు





**పెన్ పవర్ చల్లపల్లి, జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యాప్తికి చేస్తున్న కృషిలో భాగంగా నూతనంగా ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డులను విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సీఈసీలో అత్యధిక మార్కులు సాధించిన మట్ట శ్రీవల్లి, పొట్లూరి త్రివేణి, కాగిత భార్గవిలు మచిలీపట్నంలో కలెక్టర్ బాలాజీ గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ తెలియజేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మానసిక ,శారీరక వికాసానికి యోగ దోహదం

## యోగ పై అవగాహన కల్పించేందుకు కొమరోలు ర్యాలీ నిర్వహణ









**కొమరోలు పెన్ పవర్ జూన్ 9**

మానసిక వత్తిడులను తగ్గించుకునేందుకు, మానసిక శారీరక ఎదుగుదలకు యోగా ఎంతో దోహదపడుతుందని కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం కొమరోలు గ్రామ సచివాలయాల స్థాయిలో కొమరోలు పట్టణంలో ప్రజలకు యోగ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా కొమరోలు లోని గ్రామ సచివాలయం వద్ద నుంచి ప్రభుత్వ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయం కూడలి లో మానవహారంగా ఏర్పడి ప్రజలకు ర్యాలీపై అవగాహన కల్పించేందుకు నినాదాలు చేశారు. ఆ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతినిత్యం కనీసం అరగంట పాటు ప్రతి ఒక్కరు యోగా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మానసిక ఒత్తిడులను తగ్గించేందుకు ,యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ఈ నెల 21వ తేదీ జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నంలో జాతీయస్థాయి యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. కావున ఆసక్తి గల వారు విశాఖపట్నంలో జరిగే జాతీయస్థాయి యోగా దినోత్సవం వేడుకలకు హాజరుకావాలని ఆయనకు కోరారు. అదేరోజు కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో మండల స్థాయి యోగా దినోత్సవ వేడుకలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన చెప్పారు .ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 09**

సరైన ఆహారపు అలవాట్లు, మానసిక ఆరోగ్యం, శారీరక వ్యాయామం తో అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రముఖ హోమియో వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి సిద్దాబత్తున చెప్పారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, ఉమాస్ హోమియో క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీకాలనీలో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పిల్లల, మహిళల ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, చర్మ సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలకు 80 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేసి, వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ చెడిపోయిన జీవనశైలి, ఆహార పదార్థాల్లో కల్తీ, పెరుగుతున్న కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల చిన్నవయసులోనే తీవ్ర వ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా నిద్ర లేవడం, శారీరక శ్రమ చేయకపోవడం వంటి చెడు అలవాట్ల వల్ల శరీరం రోగాలకు నిలయంగా మారుతోందని తెలిపారు. శారీరకంగా చురుకుగా ఉండాలని, దినచర్యలో వ్యాయామం, ధ్యానం, యోగా లేదా మరేదైనా శారీరక శ్రమ తప్పక చేయాలని సూచించారు. హోమియో మందులు పనిచేసే విధానం, తీసుకొనే పద్దతి గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఇన్నర్‌వీల్ సభ్యులు డాక్టర్ ఉమాదేవి,పార్ధసారధి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని, కార్యదర్శి నార్నే జయలక్ష్మి, సభ్యులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్ల : జూన్ 09 సోమవారం ( పెన్ పవర్ న్యూస్)**

ఏపీ రాజధాని అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా మాట్లాడిన సాక్షి టీవీ విశ్లేషకుడు కొమ్మినేని, పరారీలో ఉన్న కృష్ణారెడ్డి తోపాటు సాక్షి యాజమాన్యంపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రమంతా అమరావతిని దేవతల రాజధానిగా కొలుస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగా సాక్షి టీవీలో రాజధాని మహిళలను కించపరుస్తూ వేశ్యల రాజధాని అని వర్ణించటం దుర్మార్గమన్నారు. జరిగిన వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ సమాజాన్ని మేలు కొల్పాల్సిన మీడియాలో ఇలాంటి దుర్మార్గమైన విశ్లేషణలు చేస్తే ప్రజలు సహించరన్నారు. రాజకీయ విమర్శలు సహజమే కానీ స్త్రీ జాతిని అవమానపరిచేలా మాట్లాడిన వారిపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి జరిగిన తప్పు పై ఖండించాల్సింది పోయి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగిన ప్రజలపై సంకరజాతికి చెందిన వాళ్లే ఇలా నిరసనలు చేపడతారంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు. గత వైసిపి పాలనలో పార్టీ నాయకులంతా అదుపుతప్పి మాట్లాడి 11 సీట్లకు పరిమితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇంత జరిగినా మాజీ సీఎం వైయస్ జగన్ నోరు విప్పకపో వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్ట పరిధిలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలి

### నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 9**

నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం అవనిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం జరిగింది. ముందుగా ఈ మేరకు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ అధికార యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి ప్రణాళికలో ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్, టూరిజం శాఖల ద్వారా ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రస్తుత ప్రతిపాదనలు, నూతన అంచనాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు. 2047 వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కృత నిశ్చయంతో భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పది సూత్రాల ప్రణాళిక సమర్థవంతంగా అమలు కావాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలు బాధ్యతగా పని చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పది సూత్రాల అమలులో భాగంగా ప్రైమరి, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో 15 శాతం పురోగతి సాధించాలన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే వేడుకలు, నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, నూతన అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ శాఖల డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా తీసుకెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా రూపొందించినను అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందిస్తారు. ఈ యూనిట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, ప్రతీ మండలంలో నూతన సంకల్పంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయి. ప్రజల అవసరాలను గుర్తించి, పథకాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఇది ఒక కేంద్ర బిందువుగా మారుతుంది.

**ముఖ్య లక్ష్యాలు:** గ్రామీణ -పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు. ఆరోగ్య సదుపాయాల మెరుగుదల విద్యా రంగ అభివృద్ధి. రైతులకు శాశ్వత సాగునీటి వనరులు మౌలిక సదుపాయాల కల్పన - రోడ్లు, నీరు, విద్యుత్ మహిళా శక్తికరణ, స్వయం సహాయక బృందాల బలోపేతం. ప్రజలతో నేరుగా జ్ఞాపకాల పరంగా పరిపాలన "ఈ యూనిట్ ద్వారా ప్రజల ఆకాంక్షల ఆధారంగా అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన దిశ ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక మాత్రమే కాదు %--% ఇది ప్రతి కుటుంబానికి అభివృద్ధిని చేరవేయాలన్న సంకల్పం." అనంతరం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి






**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 9**

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ జితేంద్ర కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలు సక్రమంగా అమలు కావడం లేదని, కుటుంబాల్లో సగానికి పైగా అప్పుల్లో కూరుకుపోతున్నారని, దీంతో ప్రతి సంవత్సరం 16 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలాలు శ్రమించి దేశానికి ఆహార భద్రత కల్పించే రైతన్నలకు ఆహార భద్రత, ఆత్మగౌరవం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. రైతులకు, కౌలు రైతులకు 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకులలో పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాల, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులందరికీ పంటల భీమా వర్తింపజేయాల, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని, ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూమి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కేవీ రమణ, సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషఫ్, మోక్షగుండం శాఖ కార్యదర్శి ఎంవీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు:ఎస్సై జి.అనిల్ కుమార్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 09 :**



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై జి అనిల్ కుమార్ హెచ్చరించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. చిలకలూరిపేట రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో బహిరంగ బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా రోడ్ల పక్కన, పంట పొలాలలో,దేవాలయాలు, విద్యాసంస్థల సమీపంలో మద్యం సేవించే వారిపై పోలీసులు నిఘా పెంచారు.మద్యం సేవించి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని, మహిళలు, పిల్లలు బయట తిరగడానికి భయపడతారని, దీన్ని నివారించడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వివరించారు.ఈ హెచ్చరికను ప్రజలు సీరియస్‌గా తీసుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు.

# ఎయిర్ పోర్టు లో మీడియాపై ప్రభాకర్ రావు అనుచరుల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావు బౌన్సర్లు శంషాబాద్ ఎయిర్పోర్టులో మీడియాపై దాడికి పాల్పడ్డారు. ప్రభాకర్ రావు ఎయిర్పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో 50 మంది తన అనుచరులు వచ్చారు. 15 మంది బౌన్సర్లను పెట్టుకొని మీడియా వారిపై దాడికి పాల్పడ్డారు. ఇమిగ్రేషన్ కార్యాలయంలోనే మూడు గంటలపాటు ప్రభాకర్ రావు వివరాలు అధికారులు తీసుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో ప్రభాకర్ రావును మాట్లాడించే ప్రయత్నం మీడియా చేసింది. అదే సమయంలో ప్రభాకర్ రావు వెంట ఉన్న బౌన్సర్లు మీడియా ప్రతినిధులను నెట్టివేసి దాడికి పాల్పడ్డారు..

# గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ హిస్టారికల్ ఎపిక్ NBK111 అనౌన్స్‌మెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:** గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్నారు. ఆయన పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని బాలకృష్ణ 111వ చిత్రం అధికారికంగా ప్రకటించారు. %చీదీఖ%111 చిత్రానికి బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తారు. భారీ బ్లాక్ బస్టర్ హిట్ వీరసింహారెడ్డి తర్వాత ఇది వారి సెకెండ్ కొలాబరేషన్. ప్రస్తుతం 'పెద్ది' వంటి పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మ్యాసీవ్ స్కేల్ లో నిర్మించనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఉగ్ర సింహం ఫెరోషియస్ ఇమేజ్ వుంది. దాని ముఖంలో సగం లోహ కవచం, మిగిలిన సగం వైల్డ్ గా కనిపిస్తోంది. ఈ అద్భుతమైన ఇమేజ్ బాలకృష్ణ ఈ చిత్రంలో పోషించబోయే ఇంటెన్స్ పవర్ ఫుల్ క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తోంది. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో అదరగొట్టే దర్శకుడు గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ లోకి అడుగుపెట్టనున్నారు. బాలకృష్ణ కోసం ఆయన ఇంతకు ముందు చూడని అవతార్‌ను రూపొందిస్తున్నారు. ఇది గ్రాండియర్, హిస్టరీ, హై-ఆక్టేన్ యాక్షన్‌ను బ్లెండ్ చేసే ఒక ఎపిక్ స్టోరీ. పవర్ ఫుల్ అండ్ యూనిక్ గా వుండబోతున్న ఈ స్క్రిప్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మిగిలిన తారాగణం, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

తారాగణం: నందమూరి బాలకృష్ణ

# చైనాలో అందగాళ్లకు డిమాండ్

## కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600

**హైదరాబాద్ పెన్ పవర్:** చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్‌వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు." అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా "మాన్ మమ్స్"ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలనుకునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

## ఏళ్ల వయస్సులో ఒక్కటైన జంట

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇదో వింత ప్రేమ కహానీ.. 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న జంటకు ఎట్టకేలకు ఊరంతా కలిసి పెళ్లి చేశారు. ఘనంగా ఊరేగింపు, బరాత్ జరిపి 90 ఏళ్ల వధువుకు 95 ఏళ్ల వరుడికి పెళ్లి తంతు నిర్వహించారు. ఈ విచిత్ర ఘటన రాజస్థాన్‌లోని దుంగార్పూర్ జిల్లా గలందర్ గ్రామంలో చోటు చేసుకుంది. వీరి వివాహ వేడుకల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకెళ్తే..రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్ జిల్లా గలందర్ అనే గిరిజన గ్రామంలో గత 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న వృద్ధ దంపతులకు ఎట్టకేలకు ఇప్పుడు పెళ్లి జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, మనవలు ఉన్నారు. వీరందరి సమక్షంలో జీవాలి దేవి (90) మెడలో రమాభాయ్ అంగారి (95) మూడు ముళ్లు వేసి ముసిముసిగా నవ్వుతూ సిగ్గులొలకబోశారు. అధికారికంగా వివాహం జరగనప్పటికీ ఈ జంట ఆరుగురు సంతానంకి జన్మ ఇచ్చారు. ఇందులో నలుగురు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. వృద్ధ జంట పెద్ద కుమారుడికి 60 ఏళ్లు. వీరి పిల్లలకు కూడా వివాహాలు జరిగి కుటుంబాలుగా ఏర్పడ్డారు. దాదాపు జీవిత చరమాంకంలో ఏడు దశాబ్దాల అనంతరం పెళ్లిముచ్చట తీర్చుకోవాలని ఆశపడిన ఈ జంట తమ కుమారులకు విషయం చెప్పారు.గ్రామపెద్దలు, కుటుంబసభ్యులు అందరూ కలిసి జూన్ 1న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలు పెట్టి జూన్ 4వ తేదీన ఇద్దరికీ పెళ్లి చేసి డీజే పాటలు, నృత్యాలతో ఊరంతా ఊరేగించారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్ పెన్ పవర్:**

భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. " నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని" సునీల్ తన అంతరంగీకుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినిగి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు.." ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది" అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు

. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

# రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరము ఆయన ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్ల పైన, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనాలధాలు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం ప్రాంతం నిత్యము రాజీవ్ రహదారి పైన భారీ వాహనాలు రాకపోకలు ఉంటాయని వాహనాలు రద్దీ దృష్ట్యా వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్త వాహనాలు నడపాలని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మద్యం

తాగి వాహనాలు నడిపిన, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించ కోకుండా వాహనం నడితే జరిమానా విధించబడునని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహన పత్రాలు కలిగి కచ్చితంగా ఉండాలని తెలిపారు.

# ఆశను నిరాశ చేసితివా..

**హైదరాబాద్ పెన్ పవర్:**

సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమాత్య స్థానం లభించలేదు. రాములమ్మకు మంత్రదండం సాధ్యం కాలేదు. మొత్తంగా అధిష్టానం ఎవరినైతే ఫిక్స్ చేసిందో వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారికి రిక్త హస్తాలే మిగిలాయి.కాంగ్రెస్ పార్టీలో సిఫారసు రాజకీయాలకు కొదవ ఉండదు. గ్రూపు రాజకీయాలకు అడ్డు ఉండదు. అలాంటి చోట కేబినెట్ విస్తరణలో ఆశావాహులకు కాకుండా పైరవీకారులకు పదవులు లభిస్తాయని అంచనా ఉన్నది. మీడియాకు కొన్ని పేర్లు లీక్ చేసినప్పటికీ.. వారికి పదవులు లభిస్తాయనే స్పష్టత లేదు.. వాస్తవానికి కేబినెట్ విస్తరణ జరుగుతుందని ఎప్పటి నుంచో ప్రచారం మొదలైంది. దీనిపై అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లి వచ్చారు. పార్టీ పెద్దలను కలిశారు. కొన్నిసార్లు ఆయన ఒక్కరు మాత్రమే వెళ్లారు. ఇక అనేక సందర్భాలలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు వెళ్లారు. ఇలా అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత చివరికి.. మంత్రివర్గం విస్తరణ పై ఒక క్లారిటీ వచ్చిందిశ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవులు లభించాయి. బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం పట్టుదలతో ఉండడంతో.. సిఫారసులకు లెక్కలేకుండా పోయింది. వాస్తవానికి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విజయశాంతికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరిగింది. ఎందుకంటే సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి కే సి వేణుగోపాల్ రెడ్డి నుంచి అండదండలు ఉన్నాయి. విజయశాంతికి ఏసిసి అధ్యక్షుడి ఆశీర్వాదాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ కూడా ఈ ముగ్గురికి పదవులు రాకపోవడం విశేషం. వీరు ముగ్గురు కూడా మంత్రి పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరు మాత్రమే కాదు అద్దంకి దయాకర్ కూడా మంత్రి అవతారని ప్రచారం జరిగింది. అద్దంకి దయాకర్ అనుచరులు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం కూడా చేశారు. కాని చివరికి అధిష్టానం తాము అనుకున్న వారికి మాత్రమే పదవులు ఇచ్చింది. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్

రావడంతో స్థానిక నాయకత్వం.. ఆ ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చినట్టు పేర్కొంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం విశేషం. ఆయన తొలిసారిగా డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముఖ్యమంత్రి దగ్గర పరపతి ఎక్కువ ఉండడంతో.. చివరికి ఉపసభాపతి పోస్టును సాధించారు. తాజాగా ప్రకటించిన మంత్రి వర్గంలో కరీంనగర్ జిల్లా చెందిన ఒక నాయకుడికి పదవి లభించింది. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ నుంచి ముగ్గురు నాయకులకు మంత్రి పదవులు లభించడం విశేషం. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క మంత్రులుగా కొనసాగుతున్నారు.. ఇప్పుడు ఈ జాబితాలోకి కరీంనగర్ జిల్లా నాయకులు కూడా చేరిపోయారు. కరీంనగర్ జిల్లా నుంచి శ్రీధర్ బాబు, ప్రభాకర్ తో పాటు లక్ష్మణ్ కు కూడా మంత్రి పదవులు లభించడంతో.. ఖమ్మం తోపాటు కరీంనగర్ కూడా ముగ్గురు మంత్రులతో కొనసాగుతోంది.

# మొదలైన బుజ్జగింపుల పర్వం



**హైదరాబాద్ పెన్ పవర్:**

మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలను పార్టీ నాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రి వర్గ విస్తరణలో పదవులు రాని వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఇంటికి పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ లు చేరుకున్నారు. ఈ దఫా విస్తరణలో సుదర్శన్ రెడ్డికి చోటు దక్కలేదు. సుదర్శన్ రెడ్డి ఇంటికి... దీంతో ఆయనను బుజ్జగించేందుకు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకుని నేతలు బుజ్జగిస్తున్నారు. విస్తరణలో తనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరుతున్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీ, నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పించాలన్నసుదర్శన్ రెడ్డి పేరును పరిశీలనలోకి తీసుకోలేదు. రెడ్డి సామాజికవర్గానికే ఈ విస్తరణలో చోటు దక్కలేదు. దీంతో ఆయనకు నచ్చ చెప్పేందుకు అగ్రనేతలు సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కూడా వీరిద్దరూ భేటీ కానున్నారని తెలిసింది

**మూడు సామాజిక వర్గాలకు..**

మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ముగ్గురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముగ్గురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇద్దరు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి, ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీరిలో గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారు కాగా, అడ్లూరి లక్ష్మణ్ మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు. ఇక వెనకబడిన తరగతులకు చెందిన అడ్లూరి లక్ష్మణ్ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొత్త మంత్రులకు సంబంధించిన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. గడ్డం వివేక్ ఇంగ్లీష్ లోనూ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్...

# ఆసీస్ క్రికెటర్లకు నో ఎంట్రీ!

- డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు లార్డ్స్‌లో ఆస్ట్రేలియాకు ప్రాక్టీస్ నిరాకరణ
- అదే మైదానంలో భారత జట్టుకు శిక్షణకు అనుమతి
- ఆసీస్‌ను కాదని భారత్‌కు ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆరోపణలు
- తొలుత నిరాకరించినా, చివరకు ఆదివారం ఆసీస్‌కు ప్రాక్టీస్ ఛాన్స్
- లార్డ్స్‌లో గత అనుభవాలపై పాట్ కమిన్స్ వ్యాఖ్యలు
- జూన్ 11 నుంచి దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఊహించని అడ్డంకి ఎదురైంది. ఫైనల్ మ్యాచ్ జరగనున్న ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి ఆస్ట్రేలియా జట్టుకు అనుమతి లభించలేదు. అందుకు కారణం, అదే సమయంలో లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్ చేస్తూ ఉండడమే. టీమిండియా... జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో ఐదు టెస్టుల సిరీస్ లో తలపడుతుండడం తెలిసిందే. అటు, ఆస్ట్రేలియా జట్టు జూన్ 11న దక్షిణాఫ్రికాతో డబ్ల్యూటీసీ ఫైనల్ సమరానికి సిద్ధమవుతోంది.

లార్డ్స్‌లోని ట్రైనింగ్ గ్రౌండ్ అందుబాటులో లేదని ఆస్ట్రేలియా జట్టుకు నిర్వాహకులు తెలిపారు. పాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టుకు అనుమతి ఎందుకు నిరాకరించారనే దానిపై కచ్చితమైన కారణాలు వెల్లడి కాలేదు. అయితే, ఆసక్తికరంగా, అదే సమయంలో భారత క్రికెట్ జట్టు సభ్యులు లార్డ్స్‌లోనే ప్రాక్టీస్ చేస్తుండటం గమనార్హం. ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు వచ్చిన భారత జట్టుకు శిక్షణకు అనుమతి లభించడం, ఆస్ట్రేలియాను మాత్రం కాదనడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌ల వేదికలు మార్పు.. కొత్త వేదికలు ప్రకటించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది (2025) చివర్లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా క్రికెట్ జట్లు ఇండియాలో పర్యటించనున్నాయి. టీమిండియాతో టెస్ట్, వన్డే, టీ20 మ్యాచులు ఆడనున్నాయి. మొదటగా 2025 అక్టోబర్?లో కరేబియన్ జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం భారత్?కు రానుంది. ఈ సిరీస్ అక్టోబర్ 2 నుంచి గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే, రెండవ టెస్ట్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ నుంచి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియానికి మార్చింది బీసీసీఐ. అక్టోబర్ 10 నుండి 14 మధ్య ఈ రెండో టెస్ట్ ఢిల్లీ వేదికగా జరగనుంది. దీనితో పాటుగా ఇండియా, సౌతాఫ్రికా మధ్య జరగనున్న రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్ వేదికలను కూడా మార్చింది బీసీసీఐ. బీసీసీఐ షెడ్యూల్ ప్రకారం భారత్, సౌతాఫ్రికా మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరగాల్సి ఉంది. కానీ ఈ మ్యాచ్ వేదికను బీసీసీఐ మార్చింది. ఢిల్లీ నుంచి కోల్?కతాకు తరలించింది. ప్రోటీస్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వేదికల్లో మాత్రం ఎటువంటి మార్పులు చేయలేదు బీసీసీఐ. ఇండియా , దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న మూడు వన్డే మ్యాచ్‌ల వేదికలను కూడా బీసీసీఐ ఛేంజ్ చేసింది. ఈ మ్యాచ్‌లను బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం నుంచి రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియానికి తరలించింది. వేదికలలో మార్పులకు సంబంధించిన కారణాన్ని బీసీసీఐ స్పష్టం వెల్లడించనప్పటికీ.. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శీతాకాలంలో ఢిల్లీలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుండి ఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ సమయంలో వింటర్ సీజన్ పీక్స్ లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే భారత్, సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన తొలి టెస్ట్?ను ఢిల్లీ నుంచి కోల్ కతాకు మార్చినట్లు తెలుస్తోంది.

బీసీసీఐ మార్పులు చేసిన షెడ్యూల్:

ఇండియా వెస్టిండీస్ టెస్ట్ సిరీస్

మొదటి టెస్ట్ – అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 6 వరకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో

రెండవ టెస్ట్ – అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 14 వరకు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో

భారత్ VS దక్షిణాఫ్రికా

మొదటి టెస్ట్ – నవంబర్ 14 నుండి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్

2వ టెస్టు – నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలో

మొదటి వన్డే – నవంబర్ 30 – రాంచీ

# ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్.. డబ్ల్యూటీసీలో భారీ రికార్డుపై కన్నేసిన బుమ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్, భారత్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌ను ఇది వరకు పటౌడీ ట్రోఫీగా పిలవగా.. తాజాగా తెండూల్కర్-అండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. తొలి టెస్టు హెడింగ్లీలోని లీడ్స్ వేదికగా జరగనుంది. ఇంగ్లండ్‌లో భారత్ చివరగా 2007లో టెస్టు సిరీస్ నెగ్గింది. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్‌తో యువ ఆటగాళ్లు జట్టులోకి వచ్చారు. వీరు ఇంగ్లండ్‌లో ఏ మేరకు రాణిస్తారో చూడాలి. బ్యాటర్లు రాణించడంతో బౌలింగ్ దళం కూడా సమష్టిగా రాణిస్తే అక్కడ భారత్ మళ్లీ సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే ఆడనున్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా ఏ మూడు మ్యాచ్‌ల్లో ఆడతాడు అనే దానిపై స్పష్టత లేదు. అయితే, రానున్న సిరీస్‌లో బుమ్రా భారీ రికార్డు అందుకునే అవకాశముంది. మరో రెండుసార్లు ఐదు వికెట్ల ఘనత సాధిస్తే అద్భుత రికార్డు తన పేరిట లిఖించుకుంటాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 12 సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం రవిచంద్రన్ అశ్విన్ (11) ఒక్కడే బుమ్రా కంటే ముందున్నాడు.



కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది

# 'ఢీ' సీక్వెల్ రెడీ అవుతోందా?



మంచు విష్ణు 'కన్నప్ప'తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. 'కన్నప్ప' సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. 'కన్నప్ప' షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో 'ఢీ 'సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది 'కన్నప్ప' రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. 'కన్నప్ప' సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే 'ఢీ' అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.



అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com